# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 28, నవంబర్ 2024 | 16 పేజీలు


## మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఎన్ఐఎఫ్‌టిఎం ప్రతినిధులతో సమావేశం



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ముత్తారంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద మహిళా సంఘాలచే మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎన్ఐఎఫ్‌టిఎం ప్రతినిధులతో ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సమీక్ష నిర్వహించారు.

# యథేచ్ఛగా దందా



2లో..

### అవినీతికి అడ్డగా జిల్లా రవాణా శాఖ కార్యాలయం

### ఇక్కడ ఏజెంట్లదే రాజ్యం.. వారి కనుసన్నల్లోనే పనులు

### నేరుగా స్లాట్ ద్వారా వెళ్ళితే నారాజే..!

### ప్రతినిత్యం వందకు పైగా లావాదేవీలు

### చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు..?

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: ఇక్కడ అంతా ఒపెన్ దందా కొనసాగుతోంది.. ఏజెంట్ల ద్వారా వెళ్ళితే క్షణాల్లో పనులు చేసి పెడుతారు. అదే నేరుగా స్లాట్ బుక్ చేసుకుని రవాణా శాఖ కార్యాలయానికి వెళ్ళితే మాత్రం నానా ఇబ్బందులకు గురి చేస్తారు. బండి నడపాలంటే మినిమం డీఎల్, ఆర్సీ ఉండాలి. హెల్మెట్, సీటు బెల్టుకు ఏ తంటాలూ ఉండవు. ఎటొచ్చీ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కార్డు కోసమే మాటలకు అందని పాట్లు. ముఖ్యంగా పోలీసు తనిఖీల పుణ్యమాని వాహనాదారుల క్యూ అంతకంతకూ రవాణా కార్యాలయం వద్ద బారులు బారులుగా ఉంటోంది. వాహనదారులకూ డీఎల్, ఆర్సీల ప్రాముఖ్యత మీద అవగాహన ఏర్పడుతున్నందున సదరు ఆఫీసులో రద్దీ పెరుగుతోంది.



2లో..

### స్టాక్ పాయింట్ నుంచే సగం బియ్యం మాయం.. సగం రేషన్ దుకాణాలకు రవాణా

### పక్కదారి పడుతున్న పీడీఎస్ బియ్యం

### వినియోగదారుల ప్రతినెల కోటా ట్రాక్ కోసం బయోమెట్రిక్

## నగదు బదిలీ కేంద్రాలుగా రేషన్ దుకాణాలు

సిరిసిల్ల ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కొన్ని రేషన్ దుకాణాలు నగదు బదిలీ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రతినెల ఒకటి నుంచి 15 తేదీ వరకు రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే సగం నగదు బదిలీ చేస్తూ సగం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. బియ్యం రేషన్ దుకాణలకు రావు.

## ఫీజ్ రియంబర్స్‌మెంట్ నిధుల విడుదలకు కృషి చేస్తా



2లో..

### పట్టభద్రుల అభ్యర్థి నరేందర్‌రెడ్డి

### ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేరుగా పాలిటెక్నిక్‌లో అనుమతించాలి

### ప్రైవేట్ ఉద్యోగులకు హెల్త్‌కార్డు జారీకి కృషి చేస్తా

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పిజీ కళాశాల యాజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావల్సిన ఫీజ్ రియంబర్స్‌మెంట్ బకాయిల నిధుల విడుదలకై, పట్టువిడుపు లేకుండా కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్, మెదక్ జిల్లాలోని గజ్వేల్‌లో సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికలలో తనకు మద్ధతు తెలుపాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని నరేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు.

# నగదు బదిలీ కేంద్రాలుగా రేషన్ దుకాణాలు

మొదటి పేజి తురువాయి..

మరి ఎక్కడికి ఎలా తరలిస్తున్నారు.! అనేది అధికారులు తనిఖీలు చేసిన అంతుచిక్కదు. ఈ వ్యాపారంతో కొందరు డీలర్లకు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. ప్రభుత్వం నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఉచితంగా రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేస్తున్న పిడిఎస్ బియ్యం పక్కదారి పడుతోంది. గతంలో కొందరు రేషన్ బియ్యం దళారులకు విక్రయించి నగదు తీసుకోన్నారు. ప్రస్తుతం ట్రెండు డిజిటల్ రూపంలోకి మారింది. రేషన్ దుకాణాల వద్దనే ఈ బియ్యం దందా బాహాటంగా కొనసాగుతోంది. కొన్ని చోట్ల కొందరు రేషన్ డీలర్లే దళారుల అవతారమెత్తి ఈ బియ్యం పంపిణీని నగదులు బదిలీ పథకంగా మార్చేస్తున్నారు. రేషన్ బియ్యం కోటకు బదులుగా కిలో బియ్యం డిమాండ్ బట్టి రూ.10/ నుంచి 15/ వరకు లెక్క గట్టి లబ్ధిదారులకు నగదు ఇస్తున్నారు. ఈ కోట ఉచితంగా పేద ప్రజలకు కరోనా కాలం నుంచి ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత బియ్యం పంపిణీ పథకం కొనసాగుతోంది. ఈ బియ్యం తినలేని కొన్ని కుటుంబాలు కేవలం ప్రభుత్వ పథకాల కోసం రేషన్ కార్డును కాపాడుకునేందుకు నెలవారి బియ్యం కోట తీసుకున్నట్టు నటిస్తూ దరారులకు విక్రయిస్తున్నారు. గత కొన్ని నెలలుగా రేషన్ డీలర్ల బియ్యం కొనుగోలుకు తరలింపుతుండడం చర్చనీయాంశంగా మారింది. రేషన్ దుకాణాల్లో పేదలకు బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం రూ.32.94 వ్యయం చేస్తున్నట్లుగా తెలుస్తుంది. కానీ లబ్ధిదారులు మాత్రం తమకు వస్తున్న కోట బియ్యాన్ని తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. పిడిఎస్ బియ్యాన్ని పక్క దారి పట్టించడంతో దళారులు దండిగా లాభాలు అర్జిస్తున్నారు. స్టాక్ పాయింట్ నుంచే చేతులు మారుతున్న పిడిఎస్ బియ్యంగతంలో సిరిసిల్ల టెక్స్ టైల్ పార్కులో ఉన్న గోదాం ఇన్చార్జిగా బాధ్యుడు ఉన్నప్పుడే విజిలెన్స్ అధికారులు వచ్చి ఇలాంటి ఆరోపణలతో తనిఖీలు నిర్వహించారు. ఒక లారీ అమ్మకానికి బయటకు వెళ్ళింది అధికారులు రావడంతో మళ్లీ లోడును గోదాంలో దించినట్టు అనుకుంటున్నారు. గోదాం స్టాక్ పాయింట్లో వ్యత్యాసాలు ఉన్నప్పటికీ అధికారులను మచ్చిక చేసుకొని సమస్య లేకుండా బయటపడ్డట్టు అనుకుంటున్నారు. కొందరి రేషన్ దుకాణంలో శివీ ప్రకారం స్టాక్ దించకుండా పక్క దారి పడుతున్నట్టు తెలుస్తోంది. ఒక్కో రేషన్ దుకాణముకు శివీ ప్రకారం 142 క్వింటాళ్ల నుండి 150 క్వింటాళ్ల వరకు బియ్యం దిగాలి. కానీ స్టాక్ పాయింట్ నుండే 30 నుండి 50 క్వింటాళ్ల బియ్యాన్ని మాత్రమే అధికారి రేషన్ డీలర్ల దుకాణాలలో దించుతున్నట్టు తెలుస్తోంది. కొందరు రేషన్ డీలర్లు లబ్ధిదారుల వద్ద రూ.10 నుంచి రూ.15 రూపాయలకే ఖరీదు చేస్తున్నారు. ఒక్క దుకాణంలో ఎంత ఖరీదు చేస్తున్నామని ముందుగానే స్టాక్ పాయింట్ నుండే వీరికి బియ్యం గోదాంలోనే ఉంచుకొని పంపిస్తున్నారు. స్టాక్ పాయింట్ లో ఉండే ఇన్చార్జికి రూ.18 నుంచి 20/ రూపాయలకు విక్రయిస్తున్నారు. కొందరు రేషన్ డీలర్లు కిలోకు రూ.5/ నుండి 7/ రూపాయలు ఆర్జిస్తున్నట్లు సమాచారం. లారీలలలో మొత్తం స్టాకు పట్టదు అంటూ పై అధికారులు అడిగితే బుకాయిస్తారు. నెక్స్ట్ వచ్చే లారీలో దించుతామని అంటారు. కానీ లోపల జరిగే తతంగం వేరేగా ఉంటుంది. జిల్లా అధికారులు సిరిసిల్ల జిల్లాలో ఉన్న అన్ని రేషన్ దుకాణాలలో సగం స్టాకు దిగింది. కానీ శివీ ల మీద 18 మంది డీలర్లు సంతకాలు పెట్టలేదు. ఎందుకంటే ఇంకా సగం స్టాక్ దిగలేదు కాబట్టి అనీ అంటారు. లాస్ట్ చివర్లో అంతా సవ్యంగా వీరు అనుకున్నట్టు జరిగితే సంతకాలు చేస్తారు. ఇప్పుడు తనిఖీలు చేస్తే బాగోతం బయటపడుతుంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అక్రమాలు వెలుగు చూస్తున్న కానీ ఎక్కడ ఇలాంటివి బయటపడడం లేదు. పేదల బియ్యం పక్కదారి పట్టకుండా ఉంటుంది.

## మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి

మొదటి పేజి తురువాయి..




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మెనేజ్మెంట్ (ఎన్ఐఎఫ్టిఎం) వారి సహకారంతో ముత్తారంలో మహిళా సంఘాల ద్వారా 40లక్షల పెట్టుబడితో మిర్చి పౌడర్, సాస్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు 20లక్షల రూపాయలు ఎన్ఐఎఫ్టిఎం సంస్థల నుంచి అందజేస్తారని, మరో 20లక్షల రూపాయలు మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ లింకేజీతో యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, ఓడేడు, సీతంపేట గ్రామాలలో 750 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులను గుర్తించి, వారిని వరి పంట నుంచి మిర్చి పంట సాగు దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. మిర్చి యూనిట్ ఏర్పాటు ద్వారా రైతులకు కూడా లాభసాటి పంటల దిశగా దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంక్ మెనేజర్ వెంకటేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎజిఎం నాబార్డ్ జయ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## యథేచ్ఛగా దందా

మొదటి పేజి తురువాయి..



ఆ కార్డులు జనానికి అనివార్యం కావడం అక్కడి వారికి వరమైంది. దరఖాస్తుదారుల బలహీనతలను బాగా పిండుకుంటున్నారు. నేరుగా పోతే నరకమే చూపిస్తున్నారు. చెప్పలేనంత నారాజ్ చేస్తున్నారు. పేరుకే ఆన్ లైన్ సిస్టం. ఆ వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పటికీ మధ్యవర్తులను (ఏజెంట్లు)ఆశ్రయించకపోతే అక్కడ దేకే వారే ఉండరు. ఏదో ఒక సాకు, లోటు ఎత్తిచూపుతూ ఉత్తచేతులతోనే పంపిస్తారు. అదే వాళ్ళ మనుషులను కలిసి మాట్లాడుకొని డిమాండ్ చేసినంత చేతిలో, జేబులో బరువు పెడితేనే మర్యాద దక్కుతుంది. ఆ ఆఫీసు ప్రాంగణంలో ఆమ్యామ్యాల వాన సెలవు రోజుల్లో మినహా దినాం కురవాల్సిందే. ఇదంతా అక్కడ బహిరంగ రహస్యమే. దర్జాగా చెల్లుబాటు అవుతోంది. డీఎల్, ఆర్సీ వంటివి ఉండాలని తరిమే ప్రభుత్వ శాఖలు ఉంటాయే కానీ...ఆ సేవలు సాఫీగా, సజావుగా సాగేందుకు ప్రజానుకూల నిజాయతీ ఏర్పాట్లు చూసే దిక్కు మాత్రం ఉండదు. ఇది సిరిసిల్ల రవాణా శాఖ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలు... ఇక్కడ లైసెన్స్, రెన్యువల్, ఫిట్నెస్, రిజిస్ట్రేషన్ తదితర వాటిపై దోపిడి సాగుతోంది. ఏజెంట్ల కోడ్ ఉంటే వెంటనే అధికారులు పనులను చక్కబెడుతారు. జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో ప్రతి పనికి ఒక రేట్ను ఏజంట్ల ద్వారా వసూలు చేస్తున్నారు. ఏజంట్ల ద్వారా వెళ్ళిన వారికి నిబంధనలు తొక్కిపెట్టి సర్టిఫికేట్లు కూడ జారీ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి నిత్యం జిల్లా వ్యాప్తంగా ఈ కార్యాయలంలో 150 నుంచి 200 వరకు ఫైల్స్ వస్తుంటాయి. ప్రభుత్వం నిర్దేశించిన దరలకంటే అధికంగా ఏజెంట్ల ద్వారా అధికారులు, సిబ్బంది వసూల్ చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలోకి దర్జాగా ఏజెంట్లు వచ్చి పోతూనే ఉంటారు. ఏజెంట్లు పంపించే ఆయా రకాల ఫైల్స్‌పై సంబందిత సెక్షన్‌లో ఏజెంట్ ద్వారా వచ్చినట్లు అర్థమయ్యేలా కనిపించని విదంగా గుర్తులు పెడుతుంటారు. ఈ గుర్తు ఉంటే పనులు చకాచకా జరిగిపోతాయి. ఒకవేళ ఎవరైనా నేరుగా మీ సేవాకు వెళ్ళి స్లాట్ బుక్ చేసుకుని రవాణా శాఖ కార్యాలయానికి వెళితే పెండింగ్ పెడుతున్నారు. అన్ని సర్టిపికేట్‌లు అందించినప్పటికి ఏదో ఒక రకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు వాహన చోదకులు వాపోతున్నారు. ఏజెంట్ల వ్యవస్థ వేళ్లానుకుపోవడంతో వీరి ద్వారానే మొత్తం వ్యవహారం ఆమ్యామ్యాలతో సాగుతోంది. ఇందులో అధికారులకే అధికంగా ముడుపులు ముడుతున్నాయని ఆరోపిస్తున్నారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయం చుట్టూ ఏజెంట్ల కార్యాలయాలు ఉంటాయి. సుమారు 45 మంది ఏజెంట్లు ఉన్నారు. కాగా తమ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులను తిరస్కరించడం లేదని ఏజెంట్ల ద్వారా ముడుపులు ముట్టడం అనేది అవాస్తమమని జిల్లా రవాణా శాఖ కార్యాలయ అధికారి లక్ష్మన్ తెలిపారు. ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తేవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**ధర్మపురి, ప్రభాతవార్త:** వరి కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ధర్మపురి మార్కెట్ కమిటీ కార్యాలయం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి మ్యాచర్ ఏ విధంగా ఉందో పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలలో విక్రయించేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే సన్నరకం ధాన్యానికి సంబంధించి ప్రభుత్వం అందించే రూ. 500 బోనస్ రైతుల ఖాతాలలో ఎప్పటికప్పుడు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్డిఓ మధుసూదన్, డిఆర్డిఓ రఘు, వరన్, తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్ తదితరులు ఉన్నారు.



## ఫీజ్ రియంబర్స్‌మెంట్ నిధుల విడుదలకు కృషి చేస్తా

మొదటి పేజి తురువాయి..

ఫీజ్ రియంబర్స్‌మెంట్ బకాయిల నిధుల విడుదలకై, పట్టువిడుపు లేకుండా కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం కరీంనగర్, మెదక్ జిల్లాలోని గజ్వేల్‌లో సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికలలో తనకు మద్దతు తెలుపాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని నరేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ఆశేశంగా తరలివచ్చిన ఉపాధ్యాయులను, పట్టభద్రులను ఉద్దేశించి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, నిరుద్యోగ, ప్రైవేట్ యాజమాన్యాల సమస్యలు అనుభవించి, తెలిసిన వ్యక్తిగా విద్యారంగ సంస్థల నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించి, మండలికి పంపిస్తే, ఉద్యోగ, నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నరేందర్‌రెడ్డి అభయం ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, నగదు రహిత వైద్య సేవలతో పాటు, మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐటిఐ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులను, నేరుగా రెండోవ సంవత్సరంలోకి పాలిటెక్నిక్‌లో చేరడానికి అనుమతి ఇవ్వాలనే డిమాండ్ ఉందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఐటిఐ విద్యార్థులకు సిబిటి, కంప్యూటర్ బేసిడ్ టెస్ట్‌కు బదులు, (పిపిటి) పెన్ పేపర్ టెస్ట్‌కు అనుమతించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఐటిఐ విద్యార్థులకు డిమాండ్ ఉందన్నారు. వారి సమస్యలు పరిష్కారించుకోవాడానికి తాను కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానన్నారు. పట్టభద్రులకు బాసటగా నిలవాలన్న సంకల్పంతో రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో అందరి విజ్ఞప్తుల మేరకు ఎన్నికల్లో పోటి చేస్తున్నట్లు నరేందర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ విద్యారంగంలో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తూ, తెలంగాణ విద్యారంగాన్ని భారతదేశానికి ఆగ్రగామిగా నిలపానన్న సంతోషం నాలో నిండి ఉందన్నారు. ఎంతో మంది నిరుపేద విద్యార్థి, విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు తన సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉపాద్యాయులకు ఉద్యోగ, ఉపాది అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆంధ్ర కార్పోరేట్ కళాశాలలకు దీటుగా మన తెలంగాణ రాష్ట్రంలో ఐఐటిలో అద్భుత ఫలితాలు సాధించామని నరేందర్‌రెడ్డి గుర్తు చేసారు. కొన్ని లక్షల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దామని, రాష్ట్రానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా పేరు తీసుకువచ్చామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న విద్యావంతుడైన తనకు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో అన్ని వర్గాల పట్టభద్రులు అండగా నిలిచి, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే, వచ్చే ప్రభుత్వ వేతనాన్ని నిరుపేద విద్యార్థులు, ఉద్యోగుల అవసరాల కోసం నిధి ఏర్పాటు చేసి, వారి సంక్షేమానికి ఖర్చు చేస్తానని నరేందర్ రెడ్డి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో లైబ్రరీలు, స్టడీ సెంటర్‌లు ఏర్పాటు చేసి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తన వంతుగా కృషి చేస్తానని, 317 జివో ద్వారా వివిధ ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగ, ఉపాద్యాయులు వారి వారిని స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తానని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్టభద్రులకు హామీ ఇచ్చారు.



# మతి భ్రమించి ఓర్వలేక కాంగ్రెస్‌పై కెటిఆర్ విమర్శలు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట మేరకు అధికారంలోకి రాగానే చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తుంటే అధికారం కోల్పోగానే మతి భ్రమించి ఓర్వలేక కాంగ్రెస్‌పై మాజీ మంత్రి కెటిఆర్ అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పనితీరు, జిల్లా కలెక్టర్‌పై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కెటిఆర్‌కు కనిపించకపోవడం విచారకరమన్నారు. ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందన్నారు. జిల్లా పరిపాలనాధికారి ఎంతో చిత్తశుద్ధితో అను నిత్యం ప్రజలతో మమేకమై ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నారని వారిని దూషించడం కెటిఆర్‌కు తగదన్నారు. మీ తండ్రి కాళ్లు మొక్కితేనే మంచి కలెక్టర్ అవుతారు లేకపోతే కాంగ్రెస్ కార్యకర్త అవుతారా మతి భ్రమించి మాట్లాడడం మానుకోవాలని కెటిఆర్‌ను హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, విట్టల్ నాయక్, అజాం, కొత్తపల్లి రాజుగౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, నాయకులు దేశెట్టి రాజశేఖర్, గౌరి శంకర్, లచ్చయ్య,జంగం రాజు, ప్రవీణ్, మల్లయ్య, లక్కం బాబులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనపై కళా యాత్ర ప్రదర్శన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో బుధవారం ప్రజాపాలన కళా యాత్ర ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని సముద్రాలింగాపురం, నాగంపేట గ్రామాలలో తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులు కళా యాత్ర ప్రదర్శనతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు, గృహజ్యోతి అమలు, రూ. 500కే సిలిండర్, రూ. 10లక్షల ఆరోగ్య శ్రీ అమలు, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు వడ్డీ రుణాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ప్రజలకు కళా యాత్ర ద్వారా వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారధి కళా యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సాంస్కృతిక సారధి ఎడమల శ్రీధర్‌రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాములు, రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గణేష్, సంజీవ్, ఝాన్సీ, లావణ్య, కిన్నెర, శ్రీలత, శిరీషలతో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఒకరికి జైలు, 5గురికి జరిమానా

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.

పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 6 గురికి బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం పెద్దపల్లి కోర్టులో హాజరు పరచగా, మెజిస్ట్రేట్ ఎన్.మంజుల 5గురికి 9800 రూపాయల జరిమానా విధించారు. ఈ నెల 26న కర్రల లోడ్‌తో ఖమ్మం నుంచి కాగజ్ నగర్‌కు వెళ్తున్న ఎంహెచ్ 34 బిజి 3625 నెంబర్ గల లారీని నడుపుతున్న మహారాష్ట్రాకు చెందిన నాగ్సెన్ గవండే అతిగా మద్యం సేవించి పెద్దపల్లి పట్టణంలో ప్రజలు భయభ్రాంతులకు గురి చేసే విధంగా డ్రైవింగ్ చేసినందుకు పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్, సిబ్బంది వెంబడించి అయ్యప్ప జంక్షన్ వద్ద పట్టుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. అతిగా మద్యం సేవించినట్లు గుర్తించి కోర్టులో హాజరు పరచగా, మెజిస్ట్రేట్ ఎన్.మంజుల అతనికి నాలుగు రోజు జైలు శిక్ష విధించారు.

## ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన లారీ

**-తప్పిన పెను ప్రమాదం**

తంగళ్ళపల్లి,నవంబర్ 27,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఒంటె షాపు దగ్గర ఆగి ఉన్న కార్ ను లారీ ఢీ కొట్టిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హైదరాబాదు మల్కాజ్గిరి కి చెందిన ఓ కుటుంబం వేములవాడ రాజన్న దైవ దర్శనానికి వెళ్తూ తంగళ్ళపల్లి ఒంటెషాపు దగ్గర కారు ఆపారు. ఈ క్రమంలో సిరిసిల్ల వైపు వెళ్తున్న ఏపీ 21 టి డబ్ల్యూ 6999 అనే లారీ ఏపీ 29 బిపి 4986 అనే ఆగి ఉన్న కారును ఢీ కొట్టింది. ప్రమాదం జరిగినప్పుడు కారులో ఇద్దరు మహిళలకు ఉండగా ఒక మహిళకు గాయాలయ్యాయి. లారీ కారును బలంగా ఢీకొట్టడంతో నుజ్జు నజ్జుయింది. లారీని నడుపుతున్న డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కన్నతల్లిని కాటిలో వదిలేసిన కసాయి కొడుకులు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం మోతె స్మశాన వాటికలో వదిలేసిన కొడుకులు వివరాల్లోకి వెలితే గత 8 రోజుల క్రితం వృద్దురాలు రాజవ్వ కుమారుడు పెన్షన్ డబ్బు కోసం తల్లిని చితకబాదడంతో కాలు విరిగి అచేతన స్థితిలో వృద్దురాలు స్మశాన వాటికలోనే కాలం వెళ్లదీసింది. నలుగురు కొడుకులు ఉన్న లాభం లేదని వయస్సు మీద పడడంతో కొడుకులకు భారంగా భావించి తనను స్మశాన వాటికలో విడిచిపెట్టారని రోధించింది. సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వృద్దురాలు రాజవ్వను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వయోవృద్దుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్న సంక్షేమ శాఖ అధికారి నరేష్ తెలిపారు.

# దుబాయి నుంచి వచ్చి తిరిగి రాని లోకాలకు

- **రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి**
- **శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**
- **గ్రామంలో విషాద ఛాయలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



దుబాయి నుంచి ఇంటికి వచ్చి తిరిగి రాని లోకాలకు వెళ్లాడు ఓ యువకుడు. కుటుంబ పోషణకు దేశం గాని దేశం వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన ఆ కొడుకును చూసిన తల్లిదండ్రుల్లో ఉన్న ఆనందం ఎక్కువ కాలం నిలవ లేదు. మరో కొద్ది రోజుల్లో తిరిగి దుబాయి వెళ్లాల్సి ఉండగా, రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందడంతో ఆ కుటుంబం శోఖ సంద్రంలో మునిగింది. వివరాల్లోకి వెళ్తే... నిజామాబాద్ జిల్లా తాటిపల్లి గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన గజ్జల అజయ్ (24) అనే యువకుడు మృతి చెందాడు. మరిమడ్ల గ్రామానికి చెందిన గజ్జల కనకయ్య సయ్యవ్వల చిన్నకుమారుడు గజ్జల అజయ్ ద్విచక్ర వాహనంపై నిజామాబాద్ జిల్లా తాటిపల్లికి వెళ్లి తిరిగి మరిమడ్లకు వస్తుండగా, తాటిపల్లి వద్ద ప్రమాదశాత్తు నిలిపి ఉన్న ట్రాక్టర్ కల్టివేటర్‌ను వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో అజయ్‌కు బలమైన గాయాలు కాగా, అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా, దుబాయ్ నుంచి ఇటీవల వచ్చిన అజయ్ మళ్లీ 20 రోజుల తరువాత ఆ దేశానికి వెళ్లాల్సి ఉంది. కొడుకు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# అప్పులు తీర్చలేక యువకుడు ఆత్మహత్య

**-ఎగువ మానేరుతో తేలిన యువకుని శవం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అప్పులు, ఆరోగ్యం అనుకూలించక యువకుడు ఎగువ మానేరు ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎలుపు గొండ గ్రామానికి చెందిన నందగిరి భరత్ (31) యువకుడు మంగళవారం గంభీ, రావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడగా, బుధవారం యువకుని శవాన్ని ప్రాజెక్టు నుండి వెలికితీశారు. 11 నెలల క్రితం భరత్‌కు పెండ్లి జరిగి పెండ్లయిన కొద్ది రోజుల నుండి ఆరోగ్యం అనుకూలించక, అప్పులు తీర్చలేక తన కొడుకు మానసికంగా మనోవేదకు గురయి ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

# కంటి పరీక్షలకు అనూహ్యస్పందన

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణంలో శ్రీహర్ష కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ సిహెచ్ శ్రీలత కంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా 65 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు కంటికి ఏదైనా సమస్య వస్తే నిర్లక్ష్యం చేయకుండా కంటి వైద్యులకు చూపించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు అంటుకున్న మంటలు నాలుగు ఎకరాల ఆయిల్ ఫామ్ దగ్ధం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలోని దమ్మ మల్లిక అనే మహిళా రైతుకు చెందిన 4 ఎకరాల భూమిలో ఆయిల్‌ఫామ్ సాగు చేయడం జరిగింది. వరి కోతలు తరువాత పొలంలో రైతులు వరి కొయ్యలను సీజన్‌కు త్వరితగతిన సిద్దం చేయడం కోసం మంటలు అందిస్తారు. ప్రమాదవశాత్తు బుధవారం రోజున ఆయిల్ ఫామ్ సమీప పొలంలో నిప్పు అంటించడంతో మంటలు వ్యాపించి తోట దగ్దమైందని బాధితురాలు ఆరోపించింది. ఆయిల్ ఫామ్ దహనానికి పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం తమను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని మల్లిక విజ్ఞప్తి చేసింది.



# వైన్ షాప్ ముందు ట్రాఫిక్‌తో బుగులు

### -గ్రానేట్ ఓవర్ లోడ్ లారీలతో భయభ్రాంతులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండల కేంద్రంలోని వైన్ షాప్ ముందు నిత్యం వాహనాల ట్రాఫిక్‌తో జనాలు పరేషాన్ అవుతున్నారు. అసలే ఈ రోడ్డు ఇరుకుగా ఉండటంతో బాటు పైగా ప్రమాదకర మూల మలుపు, వైన్ షాప్‌కు వచ్చే మద్యం ప్రియులు గంటల తరబడి రోడ్డు మీదే వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతుందని వాహనదారులు, బాటసారులు ఆరోపిస్తున్నారు. కొత్తపల్లి టు హుస్నాబాద్ ప్రధాన రహదారి కావడం వలన అన్ని రకాలైన వాహనాలు యథేచ్ఛగా వెళ్ళటానికి అవాంతరాలు లేకపోవడం వలన ఇష్టారాజ్యంగా ఈ ఇరుకులో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారింది. ఇంతే కాదు ఈ ట్రాఫిక్‌తో మరో ఫికర్ కూడా ఉన్న దృశ్యం బుధవారం రోజున ప్రభాతవార్తకు కనిపించడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇతర వాహనాలతో బాటుగా మా ఇష్టారాజ్యం అంటూ యథేచ్ఛగా ఓవర్ లోడ్ గ్రానేట్ లారీలు కూడా ఇదే దారి గుండ వెళ్ళడం, ట్రాఫిక్‌లో ఇరుక్కోవడం, ఏ క్షణాన గ్రానేట్ బండ రాళ్ళు కింద పడిపోతాయో, మీద పడతాయో అని పక్కన ఉన్న ఇతర వాహనాలు కొన్ని నిమిషాల పాటు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జంకుతున్నారు. మొన్నటికి మొన్న రోడ్డుపై గ్రానేట్ బండ రాళ్ళు లారీ అదుపు తప్పి



కిందపడిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వైన్ షాప్ ముందు ప్రతి రోజు రద్దీ అవుతున్న ట్రాఫిక్ క్లియర్ చేయాలని, గ్రానేట్ బండ రాళ్ళ తరలింపు పగలంతా కాకుండా రాత్రి వేళల్లో మాత్రమే తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించుకోవాలని ఫలితంగా ప్రమాదాలు జరగకుండా ఉంటుందని మండల ప్రజలు కోరుతున్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**మేడిపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ స్కూల్‌లోని విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జగిత్యాల జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కేసు వర్కర్ అరుట్ల రజిత చైల్డ్ హెల్ప్‌లైన్ అనేది 0నుండి 18సంవత్సరాల లోపు బాల బాలికలకు రక్షణ, సంరక్షణ కొరకు 24గంటలు పనిచేస్తుందన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న ఎక్కడ కనబడిన టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలు మ్యారేజ్ చట్టం 2006 ప్రకారం 18సంవత్సరాలు నిండకుండా అమ్మాయికి, 21సంవత్సరాలు నిండకుండా అబ్బాయిలకు పెళ్లి చేయకూడదని, చట్టాన్ని వ్యతిరేకిస్తే చర్యలు ఉంటాయన్నారు.

## ముగ్గురు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు

### -ఎస్ఐ ఉమాసాగర్

**ఎండపల్లి ప్రభాత వార్త**

జగిత్యాల జిల్లా మండలం పడకల్ గ్రామానికి చెందిన గాదే లక్ష్మణ్ ను ఆకుల రాజేశ్వరరావు, పొలాడి రామచందర్ రావు , పొలాడి రత్న షీల ముగ్గురిపై మోసం కేసు నమోదు చేసినట్లు వెల్గటూరు రక్షక భట అధికారి పోలీస్ అధికారిగా అంతర్జాల సమూహ వేదికగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే 2015 వ సంవత్సరంలో గాదె లక్ష్మణ్ పేరున రెండు ఎకరాల భూమిని పట్టా చేయిస్తామని అతనికి వరుస ఐన రాజేశ్వర రావు రూపాయలు 8 లక్షలు ఎనిమిది లక్షలు తీసుకొని తర్వాత ఇద్దరు నిందితులతో కుమ్మక్కై అట్టి భూమిని వేరే వ్యక్తులకు పట్టా చేయించి ఫిర్యాదుదారునికి ఇచ్చిన భయాన డబ్బులు ఇవ్వకపోగా తిరిగి పట్టా చేయకుండా మోసం చేసినందుకు గాను ముగ్గురు నిందితుల పై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూరు ఎస్సై రాపల్లి ఉమా సాగర్ తెలిపారు.

## మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లు పరిశీలించిన ధర్మపురి సి ఐ రాం నరసింహారెడ్డి

**గొల్లపల్లి , ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో జరగనున్న మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ధర్మపురి సిఐ రామ నర్సింహారెడ్డి. డిసెంబర్ 6 వ తేది నుండి 29 వ తేది ఆదివారం వరకు 7 వారాలపాటు బుధ, ఆదివారాలలో జరగనున్న మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించి భద్రత ఏర్పాట్లు మరియు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు భక్తులకు పార్కింగ్ విషయంలో గాని దర్శన సమయంలో గానీ అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి దొంగతనాలు జరగకుండా దేవాలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ, నిర్వాహకులకు సూచించారు.

## ప్రభుత్వ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ ఆస ృత్రులను కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిని సందర్శించి మెడికల్ రోగులకు ఇచ్చేటువంటి మాత్రలు అందుబాటులో ఉన్నాయా అన్ని ఆరా తీశారు. ఆస్పత్రిలోని రోగుల వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో గల డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించి, రోగుల వివరాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**


ప్రజాపాలన విజయోత్సవ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో 8వ, 9వ తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన మైత్రి మొదటి బహుమతి, వల్లంపల్లి జడ్పీహెచ్ఎస్‌కు చెందిన ప్రణతి శ్రావణి రెండవ, జడ్పీహెచ్ఎస్ ధమ్మన్నపేట్‌కు చెందిన వైష్ణవి తృతీయ బహుమతి సాధించారు. వీరికి మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, కరుణ, సీఆర్‌సీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్లను ప్రలోభ పెట్టే నాయకుల పై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించి అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి భార్గవ రాం అన్నారు. తెలుగుదేశం పార్టీ గొల్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడిఓ సామ రాంరెడ్డి కి వినతి పత్రం అందించారు.అనంతరం బార్గవరాం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కు నోటిఫికేషన్ వచ్చిన నుండి ఎన్నికలు అయ్యేంతవరకు మద్యం షాపులు మూసి వేసే విధంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని నాయకులు డబ్బు, మద్యం ఇతర చర్యల ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని ఎన్నికల కమీషన్ ఆంక్షలు విధించి మద్యం, డబ్బు పంపిణీ, వస్తువుల పంపిణీతో ఓటర్లను ప్రలోభపరచకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసి అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. ఓటలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి సాంబారి సంతోష్,కందుకూరి తిరుపతి, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి చెవులమద్ది హనుమాన్లు,తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## హలో మాల.. ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**భీమారం, ప్రభాతవార్త**



డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాల, మాల ఉప కులాల ఆత్మ గౌరవ సభ వాల్‌పోస్టర్‌ను బుధవారం మండలంలోని గోవిందారాం గ్రామంలో అంబేడ్కర్ సంఘ నాయకుడు నెల్లుట్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో సంఘ పెద్ద మనుషులు సంఘ సభ్యుల సమక్షంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉండే మాలలు, మాల ఉపకులాలు ఈ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుయ్య గోపి, బిటుకు రవీందర్, బింగి లచ్చయ్య, గుర్రపు లచ్చయ్య, శ్రీను, శంకర్, రాజేశం, స్వామి, గంగారాం, పోచయ్య, వెంకటనర్సయ్య, నర్సయ్య, బండి రెడ్డిలు పాల్గొన్నారు.

## షుగర్, బీపీ, అర్షమొలలకు హోమియోపతి చికిత్స

### -చిగురుమామిడి హోమియోపతి డాక్టర్ అఫ్సానా

**చిగురుమామిడి, ప్రభాతవార్త**





చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో నిరంతర ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ అఫ్సానా ప్రభాతవార్తతో అంటున్నారు. వీరు బుధవారం రోజున మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆవరణంలో ఈ హోమియో ఆసుపత్రి ఉన్నదని, ఉదయం 9 నుండి సాయంత్రం 4గంటల వరకు హోమియోపతి సేవలు అందించబడుతాయని అంటున్నారు. ముఖ్యంగా షుగర్, బీపీ, థైరాయిడ్, అర్షమొలలు, చర్మ వ్యాధులు, యూరిక్ యాసిడ్, స్త్రీల నెలసరి సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, సీజనల్ వ్యాధులు, కొలస్ట్రాలు, కీళ్ళ నొప్పుల నివారణకు హోమియోపతి మందులు ఇవ్వబడునని, ఈ మందులు వాడుతున్న సమయంలో ఏ సైడ్ ఎఫెక్ట్స్ ఉండదని, ఏ ఆహారపదార్థాలైన తినవచ్చని డాక్టర్ అంటున్నారు. హోమియోపతి మందులు చిన్న పిల్లల నుండి పెద్ద వయస్సు వారితో బాటు అన్ని వయస్సుల గల వారు వాడవచ్చని, అనవసరంగా పెయిన్ కిల్లర్ ఇంజక్షన్‌లు వేసుకోవడం వలన కిడ్నీ, లివర్ మీద చెడు ప్రభావం ఉంటుందని, హోమియోపతిలో అన్ని రకాల వ్యాధులకు ఏ సైడ్ ఎఫెక్ట్ లేకుండా చికిత్స కలదని అంటున్నారు. చిగురుమామిడి హోమియోపతి ఆసుపత్రిలో మందుల కొరత లేదని, రోజు వారి ఓపీ ఉంటుందని, అత్యవసరమైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని ప్రభాతవార్తతో హోమియోపతి డాక్టర్ అఫ్సానా అంటున్నారు. ఏదైనా వ్యాధితో ఇబ్బందులు పడుతున్నప్పుడు వాడే ఇంగ్లీష్ మందులతో బాటు ఈ హోమియో మందులు కూడా వాడుకోవచ్చని, హోమియోపతి ప్రపంచంలో రెండవ అత్యధికంగా వాడుకలో ఉన్న వైద్య విధానమని డా: అఫ్సానా అంటున్నారు.

# పల్లె దవఖానా భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 15వ ఫైనాన్స్ నిదులు 20 లక్షలతో పల్లె దవఖాన నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తర్వాత మందులు వాడటం కన్నా వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని తెలిపారు.నిత్య వ్యాయామం యోగ కాలినడకతో ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని ప్రజల సొమ్మును ప్రజలకు మంచి పనులకు అందించడం అభివృద్ధి చేయడం ప్రజాప్రతినిధులు బాధ్యత గుర్తు చేశారు.జగిత్యాల నియోజకవర్గానికి అత్యధికంగా 29 పల్లె దవఖానాలు మంజూరు అయ్యాయని విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యమంత్రి కలిసి పనిచేస్తూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్,డిప్యూటీ డిఎంహెచ్ఓ రమాదేవి,ఎంపిఓ రవిబాబు ఎఈ రాజమల్లయ్య, ఎపియం గంగాధర్,గ్రామ మండల నాయకులు

## ప్రత్యేక విద్యలో పరిశోధన పద్ధతులు సర్టిఫికేట్‌ను అందుకున్న అట్ల స్వప్న

**-పరిశోధనలు ప్రత్యేక విద్యార్థులకు బంగారు భవిష్యత్తు**

**-పిహెచ్‌డి రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మేధో వైకల్య వ్యక్తుల సాధికారత కోసం ఏర్పాటు చేసిన జాతీయ సంస్థ యందు నవంబర్ 27 బుధవారం రోజున నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఎన్ఐఈపిఐడి ప్రిన్సిపల్ గణేష్ చేతుల మీదుగా ప్రత్యేక విద్యలో పరిశోధన పద్ధతులు సర్టిఫికేట్ ను పిహెచ్‌డి రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న అందుకున్నారు.ఎన్ఐఈ పిఐడి ప్రత్యేక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక విద్యలో పరిశోధన పద్ధతులు అనే అంశంపై నిరంతర పునరావాస విద్య కార్యక్రమంలో పిహెచ్‌డి రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కాలర్ స్వప్న మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక విద్యార్థుల బంగారు భవిష్యత్తు రూపు దిద్దుకునే విధంగా పరిశోధనలు ఉపయోగపడుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐఈపిఐడి ప్రొ.డాక్టర్ గజం సుధాకర్, డా.అంబారి కెజి,డా.ఉషా.కె,నడా.బోర సాయిలక్ష్మి, డా.లలిత, డా.సుల్తాన్‌సింగ్,డా.అహ్మ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి చెందిన దయాల మల్లారెడ్డి తల్లి దయాల నర్సమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.14వ వార్డుకు చెందిన బిజెపి జగిత్యాల పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ముద్దం రాములు తండ్రి ముద్దం గంగారాం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జగిత్యాల పట్టణ మహిళా నాయకురాలు శ్రీమంజరి గారి అన్న 21వ వార్డుకు చెందిన రిటైర్డ్ టీచర్ మచ్చ శ్రీనివాస్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వెంట కౌన్సిలర్లు కుసరి అనిల్,కోరె గంగమల్లు,పంబాల రాంకుమార్,అల్లే గంగసాగర్, కూతురు పద్మ,శేఖర్,రంగు మహేష్, గుంటి రవి, రాయమల్లు,తోట గంగారెడ్డి, రాజిరెడ్డి,నలువాల తిరుపతి, మూలా సవు మల్లయ్య,దొగ్గలి విజయ్,ఆది రాకేష్, తదితరులు ఉన్నారు.



## కొండాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారి నిధులు

ఎండపల్లి ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామానికి బుధవారం రోజు న కొండాపూర్ గ్రామ పరిధిలోని గ్రామ గౌడ సంఘం, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో భజన మండలి నిర్మాణం కొరకు ధర్మపురి నియోజకవర్గం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమారు ను కోరగా దేవాదాయ ధర్మాదాయ శాఖ తిరుమల తిరుపతి దేవస్థానం వారి నిధులతో నిర్మాణం చేయుటకు, 10 లక్షల రూపాయలు మంజూరు చేసినారు. ఇట్టి ప్రొసీడింగ్ పత్రాన్ని ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిసిసి అధికార ప్రతినిధి శైలేందర్ రెడ్డి, చేతుల మీదుగా గౌడ సంఘానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మన్నే జితేందర్, సంగతి ప్రసాద్, మన్నే సురేష్ చేనెల్లి పవన్, సంగతి మహేష లు, పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పథకంలో సబ్సిడీ రుణాలు

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ ప్రజలు ఉపాధి హామీ జాబుకార్డు కలిగి చిన్న సన్నకారు రైతులకు ఉపాధి హామీ పథకంలో సబ్సిడీ రుణాలు పొందే అవకాశాలు ఉన్నాయి.ఈ క్రింది ప్రయోజనాలకు సబ్సిడీ కలిగిన కార్యక్రమాలు వ్యక్తిగత సోక్‌పిట్ నాడేప్ కంపోస్ట్‌షెడ్ క్యాటిల్ షెడ్,కోళ్ల పెంపకం,నాటు కోళ్ల ల్యాండ్ డెవలప్మెంట్ ఎస్సీ ఎస్టీ పట్టా భూములు ఉన్నవాళ్లకి (2 ఎకరాల లోపు ఉండాలి) అజోల (పాల ఉత్పత్తికి పెంచే గడ్డి) పైన తెలిపిన పనులను ఉపాధి హామీ పథకంలో చేయించడం జరుగుతుంది.దీనికి గాను వారికి జాబ్‌కార్డు సన్న చిన్న కారు రైతు సర్టిఫికేట్ క్యాటిల్ షెడ్ నిర్మించుకునేవారు వెటర్నరీ డాక్టర్స్ సర్టిఫికేట్ తీసుకొని రాగలరు.ఈ అవకాశాన్ని చిన్న సన్నకారు రైతులు ఉపయోగించుకోగలరు.

## దేవాలయాలు మసీదులు చర్చిల సంరక్షణకై సీసీ కెమెరాలు

ఎండపల్లి ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మరియు ఎండపల్లి మండల గ్రామాల పరిధిలో ఉన్నటువంటి అన్ని దేవాలయాలు మసీదులు మరియు చర్చుల నిర్వాహకుల్లందరికీ పోలీస్ స్టేషన్ ఆవరణలో ధర్మపురి సిఐ తి. రామ్ నర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో వాటి సంరక్షణకై కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా తగు సూచనలను చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎస్ఐ వెల్గటూర్ ఉమాసాగర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# జగిత్యాల వార్త



## బలహీన వర్గాలకు ఉచిత న్యాయసహాయం

**-జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ కె.ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడానికి లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ కె.ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంలో న్యాయ చట్టాలపై,సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ కె.ప్రసాద్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవలు,లోక్ అదాలత్ ,బాల్య వివాహాల నిషేధం,సైబర్ క్రైం నేరాలు,తదితర వివిధఅంశాలపై అవగాహన కల్పించారు.బాల్యవివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సదస్సులో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేష్,సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు,సఖీ కమిటీ గౌరవ సలహాదారు హరి అశోక్‌కుమార్,సఖీ సీఈవో అటుకుల జాన్సన్,సఖీ అడ్మిన్ లావణ్య,సఖీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌ని కలిసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెలంగాణ మాజీ ఎమ్మెల్యే,మాజీ శాసన మండలి సభ్యులు కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ప్రత్యేక ఎల్1 దర్శనాలు కల్పించాలని కోరడం జరిగింది.ఈ విషయం పట్ల తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు,సానుకూలంగా స్పందించడం జరిగింది.

## పొలస్తేశ్వర దేవాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పూజలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో పెళ్లి రోజు సందర్భంగా పొలస్తేశ్వర దేవాలయంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి ప్రసాదం శేషవస్త్రం ఆలయ అధికారులు అందించి సత్కరించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలోనే అయ్యప్ప దీక్ష పరులకు భక్తులకు మున్సిపల్ చైర్‌పర్సన్ భిక్ష ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన డిఈవోను సన్మానించిన జిల్లా పిఆర్టీయు నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నూతనంగా జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కెలివత్ రాము నాయక్‌ను సన్మానించిన పిఆర్టీయు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు,ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్‌రెడ్డి.మండల జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**ఎమ్మెల్యే డా.సంజయ్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెటుపల్లి సామాజి కఆసుపత్రిని ఎమ్మెల్యే బుధవారం సందర్శించి, రోగులకు ఇచ్చేటు వంటి మాత్రలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. అన్ని రకాల మాత్రలు ఎప్పుడు అందుబాటులో ఉంచాలని ,ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో ఉ న్నరోగుల దగ్గరికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలు అడిగి, వైద్యులు ఎలాంటి వైద్యం చేస్తున్నారు అని తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న వారు ఆసుపత్రి సిబ్బందికి ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దని తెలిపారు. వంటశాలను సందర్శించి రోగులకు ఎలాంటి ఆహారం అందిస్తున్నారని, ఏప్పటికప్పుడు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నటువంటి ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయాన్ని చర్చించినప్పటికి ఎలాంటి స్పందన లేదని విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్ అహ్మద్, వైద్యులు అమరేశ్వర్ ఉన్నారు.

# కుటుంబ సర్వే పట్ల ప్రజల్లో సానుకూలం

**-సర్వేకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు**
**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి నర్సింగరావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, సర్వే కు సహకరించిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు బుధవారం పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే చేపట్టిందని తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఎంతో సులభతరం కానుందని, గత ప్రభుత్వం కేవలం తమకు నచ్చిన వారికే, మెచ్చిన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను తాము చేయకుండా అర్హులైన ప్రజలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తు న్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. యువనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సీఎం



రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇతర పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలు ప్రజలు పట్టించు కోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఇతర పార్టీల నాయకులు అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేయాలని హితవు పలికారు.

## కేడీసీసీ బ్యాంకుకు అవార్డు రావడం పట్ల సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



దేశవ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకులలో కరీంనగర్ కేడీసీసీ బ్యాంకుకు జాతీయ ఉత్తమ సహకార బ్యాంకు అవార్డు రావడం పట్ల ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకులో బుధవారం బ్యాంకు మేనేజర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బ్యాంకు ఖాతాదారుల తో కలిసి సిబ్బంది సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ 2023 24 గాను కేడీసీసీ బ్యాంకు ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించినందుకు కేంద్ర హోం, సహకార శాఖ మాత్యులు అమిత్ షా చేతుల మీద బెస్ట్ అవార్డు అందుకోవడం జరిగిందని అన్నారు. ఖాతాదారుల సహకారంతోనే ఈ అవార్డు అందుకోవడం జరిగిందని అన్నారు. ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు అందించడంతోపాటు సీనియర్ సిటిజనులకు డిపాజిట్లపై అధిక వడ్డీ, ఒక గ్రాము కు 5200 బ్యాంకు రుణాలు అందించడం, లాకర్ సౌకర్యం, బ్యాంకులో ఖాతాదారులకు ఎలాంటి ఆసౌకర్యాలకు గురి కాకుండా సేవలు అందించడంతో ఖాతాదారులకు బ్యాంకు పై నమ్మకం ఏర్పడడంతోనే ఈ అవార్డు సాధించడం జరిగిందని, అదేవిధంగా జాతీయస్థాయిలో కేడీసీసీ బ్యాంకు దేశ వ్యాప్త కీర్తి సాధించడం పట్ల బ్యాంకు మేనేజర్ ఆనందం వ్యక్తం చేస్తూ ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కలీం పాషా, సిబ్బంది హరితేజ, రవికుమార్, సాయి దీపక్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి మత్సకార్మికుడి మృతి

గొల్లపల్లి ప్రభాతవార్త :

చేపలు పట్టడానికి చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మత్స కార్మికుడు మృతి చెందిన సంఘటన గొల్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన తూడి రాజయ్య రెండు రోజుల క్రితం ఇంటి నుండి పశువులను మేపడానికి వెళ్ళాడు పశువులు మేతమేస్తుండగా చేపలు పట్టేందుకు గ్రామ చెరువులోకి తెప్పపై వెళ్లాడు నీటి ఉధృతి అధికంగా ఉండడంతో ప్రమాదవశాత్తు అందులో పడి మరణించాడని రెండు రోజులుగా అతని కోసం గాలిస్తుండగా బుధవారం రోజున గ్రామ కాలువలో శవం తేలియాడుతూ కనిపించిందని అతని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## న్యాయవాదుల సంఘం అధికార ప్రతినిధిగా లింబాద్రి

మెట్‌పల్లి ,ప్రభాతవార్త:



తెలంగాణ ఫెడరేషన్ న్యాయవాదుల సంఘం అధికార ప్రతినిధి గా మెటుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ని నియమిం చినట్లు, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై.కొండల్ రెడ్డి బుధవారం నియామక పత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధిగా ఎన్నికైన పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టి న్యాయవాదులను ఆదుకోవాలని, ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5 వేలు స్కాలర్షిప్ ఇవ్వాలని అన్నారు. అలాగే న్యాయవాదులకు ఇన్సూరెన్స్ ఐదు లక్షల వరకు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింబాద్రి ఎన్నిక పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ నిమ్మపల్లి గ్రామంలో కట్ట హనుమమ్మ ఇటీవల మరణించిగా ఆ నిరుపేద కుటుంబానికి కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ 50 కిలోల బియ్యం ఫౌండేషన్ సభ్యులు కొమ్మ రాజేశం చేతుల మీదుగా అందించారు. అబ్బాపూర్ గ్రామంలో దామోదర్ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మ రాజేశం, జక్కనీ మల్లేశం, శేరి నర్సింగమ్, గనవెని నర్సింగమ్, కూసి రాజయ్య, జెట్టి మల్లేశం, కూసి సాయి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## బ్రూస్లీకి ఘనంగా జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



బుధవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంగా మార్షల్ ఆర్ట్స్ యోధుడు బ్రూస్ లీ 84వ జయంతి వేడుకలు జె .కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రధాన బ్రాంచ్, మెట్ పల్లి కరాటే బ్రాంచ్, బండా లింగాపుర్ కరాటే బ్రాంచ్ లలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు వంశీ నాయుడు, నవీన్ మాస్టర్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ముందుగా బ్రూస్ లీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరము కరాటే విద్యార్థులకు స్వీట్లు, కేకులు పంపిణి చేశారు. మార్షల్ ఆర్ట్స్ కు ప్రపంచ ఖ్యాతి రావడానికి బ్రూస్ లీ పాత్రను జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ కరాటే క్రీడాకారులకు వివరించారు. బ్రూస్ లీ 33 ఏళ్లకే తనువు చాలించినప్పటికీ మార్షల్ ఆర్ట్స్ లో చిరస్థాయిగా తన పేరు సజీవంగా ఉండేలా ఆయన పలు మార్గదర్శకాలు చూపారన్నారు. యువ కరాటే క్రీడాకారులందరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మాస్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల్య వివాహా వ్యతిరేక ర్యాలీ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



బాల్య వివాహా వ్యతిరేక నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలం లోని చౌలమద్ది గ్రామంలో బుధవారం ర్యాలీ, అవగాహన మీటింగ్ , ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సం,ల కన్న తక్కువ వయస్సు బాలికలు, 21సం. కన్న తక్కువ వయస్సు బాలురు లకు వివాహం చేయ రాదు అని తెల్పడం జరిగింది. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తెలుపాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి మనీషా, ఐసీడీఎస్ సూపర్వైజర్ శమీమ్ సుల్తాన, అంగన్వాడీ టీచర్లు, దీప, కవిత, విద్యార్థులు, తల్లులు, గ్రామ స్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ఎవరు దోచుకొని ఆస్తి విద్య ఒక్కటే

మెట్ పల్లి అర్బన్, ప్రభాతవార్త :

జ్ఞానోదయ డిగ్రీ అండ్ పి జి కళాశాల ఆధ్వర్యంలో ఆయుర్వేద సిద్ధాంతి మొట్టమొదటి వైద్యుడు ధాన్యంతరి జయంతి పురస్కరించుకొని కాలేజీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ హాజరై. ఈ సందర్భంగా తెలంగాణలోనే ఉన్నత స్థానంలో మంచి డాక్టర్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించరని మన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కు విద్యార్థులు కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ అధ్యాపక బృందం ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఎవరు దోచుకొని సంపద ఉందంటే అది ఒకటి విద్య మాత్రమేనని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు విద్యపై దృష్టి సవరించాలని రాబోవు రోజుల్లో ఉపాధ్యాయులుగా వైద్యులుగా అలాగే ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్ ,వైస్ ప్రిన్సిపాల్ రాజు , అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉన్నతాధికారులను వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దే

**టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఉన్నతాధికారులను కార్యకర్తల వాడుకున్న చరిత్ర కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిదేనని, అధికారులు నిస్వార్థంగా సేవలందిస్తున్నారని టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ జిల్లాస్థాయి అధికారులపై అసభ్యంగా మాట్లాడిన తీరును తప్పుపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారులు కండువా వేసుకున్న కార్యకర్తల పని చేయించుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు వచ్చాక ప్రజా పాలన కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని, దీనిని జీర్ణించుకోలేక కేటీఆర్ రేవంత్ రెడ్డిపై అసభ్య పదజాలంతో విమర్శిస్తున్నాడని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు సిరిసిల్లకు నూలు డిపో తెలేదుగానీ, వేములవాడలో ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇక్కడి రైతులు, కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో రైతులు, చేనేత కార్మికులు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సంగీతం శ్రీనివాస్ హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

పట్టణంలోని 38వ వార్డులో సీసీ రోడ్ నిర్మాణ పనులను భూమి పూజ కార్యక్రమాలు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ ఏ ప్రాంతానికైనా ఆ ప్రాంతం యొక్క రోడ్లు ఆ ప్రాంత అభివృద్ధి సూచికలుగా నిలుస్తాయి సహజంగా ఒక ప్రాంత అభివృద్ధికి ఒక ప్రాంతాన్ని ఇంకో ప్రాంతాన్ని కలుపుతూ ప్రజల రోజు వారి రవాణా సౌకర్యాలకు మంచి రోడ్లు ఎంతైనా అవసరం ఉందన్నారు. అందులో భాగంగా గౌరవ 38 వ వార్డు కౌన్సిలర్ సభ్యులు గూడూరి భాస్కర్ తమ వార్డులో రద్దీగా ఉండే విజ్ఞాన వర్ధిని పాఠశాల ముందు గల రోడ్డు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులతో పాలకవర్గ సభ్యులతో చర్చించి నూతన రోడ్డు నిర్మించుటకు దాదాపు 5 లక్షలు జనరల్ నిధులను కేటాయించుకోవడం జరిగింది అన్నారు. సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి లావణ్య, కౌన్సిలర్ సభ్యులు గూడూరు భాస్కర్ ,డి ఈ వాణి , ఏ ఈ నరసింహస్వామి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణాలని కాపాడాలి

**-కౌన్సిలర్ కల్లూరి రాజు**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని కౌన్సిలర్ కల్లూరు రాజు అన్నారు. హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మధు అనే పేషెంట్ కి అత్యవసరంగా రక్తం అవసరమవగా బుధవారం 36 వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు గారు హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ లో 50 వ సారి రక్తదానం చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పేషెంట్ బంధువులు ఆపద సమయంలో వచ్చి రక్తదానం చేసినందుకు కౌన్సిలర్ కల్లూరి రాజు స్వామిధన్యవాదాలు తెలిపారు. కౌన్సిలర్ కల్లూరి రాజు గారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాల వయస్సు వరకు ఎవరైనా రక్తదానం చేయొచ్చని, ప్రజలందరు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని అన్నారు.

## చెక్కులు అందజేస్తున్న కౌన్సిలర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని 17 వార్డులోని ఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ చెక్కులను అందజేశారు. బుధవారం కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ వార్డులోని తాడూరి అపర్ణ 16,500 రూ లు చెక్కు, కోమాకుల ఆంజనేయులు 10,500 రూ లు సి ఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించిన చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ , టిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు గడ్డం సుధాకర్ ,కోమాకుల ఆంజనేయులు గారు, పంతం ప్రశాంత్ గారు, వేముల విశాల్ గారు పాల్గొన్నారు.

## పాలిస్టర్ పవర్లూమ్ కార్మికులకు కూలీ తగ్గించకుండా కూలి చెల్లించాలి

**-రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త :

పాలిస్టర్ పవన్ కార్మికులకు కూలీ తగ్గించకుండా పది పీకులకు 25 పైసలు చొప్పున చెల్లించకుండా 22 పైసలు చెల్లించకూడదని పవర్ లో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్ డిమాండ్ చేశారు .బుధవారం బి వై నగర్ కార్మిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ మాంద్యం పేరుతోటి పాలిస్టర్ యజమానులు అగ్రిమెంట్ ప్రకారంగా 10 పీకులకు 25 పైసలు చెల్లించకుండా 22 పైసలు కార్మికులను ఇస్తున్నారు యజమానుల వైఖరిని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది వెంటనే ఈ వారం వేతనాలు అగ్రిమెంట్ ప్రకారంగా 10 పీకులకు 25 పైసలు చొప్పున చెల్లించాలని లేనియెడల సోమవారం రోజున పాలిస్టర్ అసోసియేషన్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం కార్మికులతో నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు . కార్మికులు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు తట్టుకోలేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు ఇంకా కూలి తగ్గించి ఇస్తే కార్మికులు ఏ విధంగా బతకాలో యజమానులు ఆలోచించాలని అన్నారు. కూలి తగ్గించి ఇవ్వడం వలన కార్మికులకు రోజుకు వంద రూపాయల చొప్పున నెలకు 2500 వరకు కూలి కోల్పోవడం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకు అమలవుతున్నటువంటి అగ్రిమెంట్ మే నెల వరకే అయిపోయింది ,కొత్తగా కూలి పెంచవలసింది పోయి కూలి తగ్గించి కార్మికులను శ్రమదోపిడికి గురి చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు యజమానులపై చర్యలు తీసుకోవాలని అన్నారు .అగ్రిమెంట్ ప్రకారంగా కూలీ అమలు చేసుకునేందుకు కార్మికులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని అన్నారు .ఆదివారం రోజున కూలి పెంచి ఇవ్వకుంటే సోమవారం రోజున అందరూ కార్మికులు సిఐటియు కార్యాలయం వద్దకు రావాలని అన్నారు. ఈ సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షులు గుండు రమేష్ , సహాయ కార్యదర్శి సురేష్ , బింగి సంపత్, లక్ష్మణ్ , పోచమల్లు తదితరులు పాల్గొన్నారు







## బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదు

**- బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారు**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు బాగుపడుతుంటే ప్రజలపై, అధికారులపై కేటీఆర్ అక్కసుకక్కుతున్నాడని అన్నారు. కనీసం జ్ఞానం లేకుండా, బాధ్యతాయుతమైన హోదాలో ఉండి ఒక ఐఎఎస్ అధికారిని తిట్టడం సిగ్గుచేటు అని అన్నారు. బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదు అని పేర్కొన్నారు. గొప్పగా చెప్పుకోవడానికి ఏం సాధించారు. ఏ రంగాన్ని ఆదుకున్నారు, మీరు చేసిన తప్పులను మా పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని ఆరోపించారు. కేసుల భయంతోనే మీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నట్లు కనిపిస్తుంది అని తెలిపారు. ఏ రోజు ప్రజల మధ్యకు రాలేదు.. నీ దగ్గరికి వస్తానన్న వారిని రానివ్వలె. ఇప్పుడు ప్రజలు గుర్తుకు వస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ప్రజలు మార్పు కోరుకొని మిమ్మల్ని పక్కకు పెట్టారు అది గమనించాలన్నారు. మీ పరిపాలనలో ప్రజల పక్షాన కొట్లాడిన మమ్మల్ని స్టేషన్లో బంధించి కేసులు పెట్టిన చరిత్ర మీది అని హితవు పలికారు. ప్రజలకు అన్ని విధాల అధికారులు అండగా ఉంటే చూస్తూ సహించక పోవడం సిగ్గుచేటు అని అన్నారు. జిల్లా కలెక్టర్ల, పోలీసుల మీద విరుచుకు పడడం ఆజామాషి చలాయించడం ఏంటి అని అన్నారు. లగచర్లలో కొట్టినట్టు, బెదిరించి నట్టు ఇక్కడ చేస్తామంటే తరిమికొడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, సీనియర్ నాయకులు లింగాల భూపతి, పూర్మాని రామ్ లింగా రెడ్డి, రాజశేఖర్, మార్కెట్ డైరెక్టర్లు కళ్ళేపల్లి తిరుపతి రెడ్డి, పొన్నాల పరుశురాం, ఆరెపల్లి బాలు, మండల నాయకులు శ్రీకాంత్ గౌడ్, బైరి నేని రాము, మునిగాల రాజు, కొత్త రవి, ఎగుర్ల ప్రశాంత్, కోల శంకర్, భరత్, చిలుక శ్రీను, చందు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నేతలు

తంగళ్ళపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త:



రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతనంగా ప్రారంభించిన సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను తంగళ్ళపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవదల్ అధ్యక్షులు మోర రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు), మండల నాయకులు ఉన్నారు..

## బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టును ఖండించిన కంచర్ల రవి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రం లోని గురుకులల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నయని నలభై మంది విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. బుధవారం భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలో దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమం పోలీసులు అడ్డుకొని, ముందస్తు అరెస్టులు చెయ్యడం జరిగిందన్నారు. అరెస్ట్ అయినా వారిలో శ్రీనివాస్, ముద్దం అనిల్, దేవరాజ్ వున్నారు.

# సెరీ పోర్టల్ ద్వారా 50 ఫోన్లు స్వాధీనం..

## బాధితులకు అప్పగింత.. ఎసిపి శ్రీనివాస్‌జీ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో స్మార్ట్ సెల్‌ఫోన్ వినియోగదారులు అప్రమత్తంగా ఉంటే, సెరీ పోర్టల్ ద్వారా మన చేయిజారిపోయిన సెల్ ఫోన్‌ను తిరిగి స్వాదీనం చేసుకునే అవకాశం ఉందని హుజురాబాద్ డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ ఆప్ పోలీస్ సిహెచ్ శ్రీనివాస్‌జీ అన్నారు. బుధవారం హుజురాబాద్ డివిజన్ పరిదిలో గత కొంత కాలంగా విలువ గల సెల్‌ఫోన్‌లు పోగొట్టుకుని, పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులకు ఎసిపి శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, 50 సెల్‌ఫోన్‌లను కనిపెట్టి, వాటిని స్వాధీనం చేసుకుని, బాధితులను ఎసిపి కార్యాలయానికి పిలిపి ంచి పోగొట్టుకున్నవారికి తిరిగి అందజేసారు. ఈ సందర్బంగా ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుంటే దొంగలించిన ఫోన్‌లతో ఆసాంఘీక కార్యాక్రమాలకు చేపట్టే అస్కారం ఉందని ఆయన అన్నారు. సెల్‌ఫోన్‌లో ముఖ్యమైన డాటాను చాలా జాగ్రత్తగా భద్రపర్చుకోవాలని ఎసిపి సూచించారు. విలువ గల సెల్‌ఫోన్‌లు ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు కూరగాయల మార్కెట్, పండ్ల దుకాణాలు, వారసంతలు, బిజీగా ఉండే షాపింగ్ మహాల్స్ వద్ద స్మార్ట్ ఫోన్‌ను షర్ట్ పై జేబులో కాకుండా ప్యాంట్ జేబులో భద్రపర్చుకోవాలని, మహిళలైతే వారి ప్యాకెట్ మనీ పర్స్‌లో భద్రప ర్చుకోవాలని, మీ పని బీజిలో మీరు ఉంటే, మిమ్ముల్ని పరిశీలిస్తున్న సెల్‌ఫోన్ ఎత్తుకుపోయేవారు మీరు బీజి ఉన్న క్షణంలో, మీకు తెలి యకుండానే రెప్పపాటులో మీ ఫోన్‌ను దొంగలిస్తారని ఎసిపి పలు సూచ^నలు చేసారు. సెల్‌ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఆ ఫోన్ బాక్స్‌పై ఈఎంఐ నెంబర్ ఇంటి వద్ద నోట్ చేసుకుని పెట్టుకోవాలని, ఫోన్ పోయినప్పుడు సాంకేతిక పరంగా ఆ నెంబర్ కూడా దోహద పడుతుందన్నారు. సెల్‌ఫోన్ పోగోట్టుకున్న పలువురు బాధితులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు వాటిని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోన్‌లు తస్కరించిన వారిని గుర్తించి, ఫోన్‌లు స్వాదీనం చేసుకుని, బాధితులకు అప్పగించడం పోలీసుల పనితీరుకు అభినందనీయమన్నారు. ఈ సందర్బంగా బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, పులి వెంకట్, జమ్మికుంట సిఐలు వరంగంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్ రాజ్‌కుమార్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు లేకుండా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త**
కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సామాజిక సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే డాటా ఎంట్రీ పనులను పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య బుధవారం పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ గంగయ్య మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లో చేపట్టిన సర్వేను మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్వే డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియ చేపట్టారని డాటా ఎంట్రీ లో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. డాటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండలంలో 24 గ్రామాలలో నిర్వహించిన సర్వే వివరాలను 30 మంది ఏనుమ్యూరేటర్లు ఎంట్రీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎండి వకీల్ డిప్యూటీ తాసిల్దార్ శంకర్, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీఓ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసంలో దీపారాధనతో భగవద్గీత పటించాలి

**బుగ్గారం, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో కార్తీక మాసంలో చేసే దీపారాధన యోగ సాధనకు గుర్తు త్రైత్త సిద్దాంత భగవద్గీత ప్రచారం కార్తీకమాసంను పురస్కరించుకొని త్రైత సిద్దాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక లక్ష్మిట్టిపేట్ కమిటీ, కొడిమ్యాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సిరికొండ గ్రామంలో త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీకమాసంలో దీపాలు, వెలిగించడం, అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని అన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ వైజ్ఞాన వేదిక లక్షెట్టిపేట్ కమిటీ, కొడిమ్యాల కమిటీ అధ్యక్షులు సభ్యులు ఆర్.రాజు, రాకేష్, ఎం.రాజు రాజురవి, అనుతేజ్, సాహిత్, రవళి, స్వాతిలు పాల్గొన్నారు. త్రైత్త సిద్దాంతం ,ప్రోబోధసేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక, లక్షెట్టిపేట్ కమిటీ, కొడిమ్యాల కమిటీల అధ్యక్షులు ఆర్.రాజు రాకేష్‌లు పాల్గొన్నారు.



# మిర్చి యూనిట్ ఏర్పాటుతో రైతులకు లాభసాటి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ముత్తారం, ప్రభాతవార్త.**
మిర్చి యూనిట్ ఏర్పాటు ద్వారా రైతులకు లాభసాటి పంటల దిశగా దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ముత్తారంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద మహిళా సంఘాలచే మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఎన్ఐఎఎ టిఎం ప్రతినిధులతో బుధవారం కలెక్టర్ మాట్లాడారు. నేషనల్ ఇన్ని ట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మెనేజ్మెంట్ (ఎన్ఐఎఫ్‌టిఎం) వారి సహక రంతో ముత్తారంలో మహిళా సంఘాల ద్వారా 40లక్షల పెట్టుబడితో మిర్చి పౌడర్, సాస్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుక ోవాలని అన్నారు. మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు 20లక్షల రూపా యలు ఎన్ఐఎఫ్‌టిఎం సంస్థల నుంచి అందజేస్తారని, మరో 20లక్షల రూపాయలు మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ లింకేజీతో యూనిట్ ఏర్పా టుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికా రులకు సూచి ంచారు. ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, ఓడేదు, సీతంపేట గ్రామాలలో 750 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులను గుర్తించి, వారిని వరి పంట నుంచి మిర్చి పంట సాగు దిశగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో నేషనల్ ఇన్ని ట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మెనేజ్మెంట్ (ఎన్ఐఎఫ్‌టిఎం) ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలోని ముత్తారం, పారుపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలు ఉండ కుండా త్వరితగతిన కాంటాలు వేసి, మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముత్తారం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆరోగ్య కోసం వసతులు, రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, నాయబ్ తహశీల్దార్ షఫీ, ఆర్ఐ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్ తదితరులున్నారు.



# ఉద్యమకారుల మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
ఉద్యమకారుల మహా పాదయాత్రకు జమ్మికుంట పట్టణంలోని అమరవీరుల స్థూపం నుండి వారి త్యాగాలు స్మరించుకోని ఉద్యమకారులు భారీగా తరలి వెళ్లారు. ప్రథమ ప్రాధాన్యత తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ యాత్ర జరుగుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఉద్యమకారులను గుర్తించలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం ప్రకటించడంతో ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులు తమ వంతు అభినందనలు తెలుపుతూ వేములవాడ రాజేశ్వర స్వామివారికి మొక్కు తీర్చుకొనుటకు పాదయాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రతో కరీంనగర్ రోడ్లన్ని ఉద్యమకారులతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహదారులు ఓరుగంటి ఆనంద్, జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవ రెడ్డి, రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, నియోజకవర్గం అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, సంపత్, వేణుగోపాల్, మల్లేష్, మూడెళ్ళ కుమారస్వామి, రాజబాబు, నీల నాగరాజు, అక్కపల్లి నవీన్, సతీష్, అఫ్జల్, జిల్లా వ్యాప్తంగా 1000 మందికి పైగా ఉద్యమకారులు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1లోని వివిధ విభాగాలలో పని చేస్తున్న మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులకు సర్వీస్‌లో గల 16 డిజిగ్నేషన్‌ల ఉద్యోగాల గురించి వివరిస్తూ కమిటీ కన్వీనర్, ఎస్ఓటూజిఎం గుంజపడుగు రఘుపతి ఆధ్వర్యంలో బుధవారం ఓసిపి 1 సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు మొత్తం 22 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. కమిటీ సభ్యులు 16 డిజిగ్నేషన్స్‌లలో గల పని విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న 16 డిజిగ్నేషన్స్‌లలో మహిళా ఉద్యోగులకు తగిన శిక్షణ అందించి, సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని, మహిళా ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డిజిగ్నేషన్స్‌లోకి మారడం వలన పదోన్నతులు, ఆర్థిక లబ్ధిపొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్, ఐఈడి డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ పర్సనల్ మెనేజర్ వి.సునీల్ తదితరులున్నారు.



# సింగిల్ విండో పెట్రోల్ పంపు పున:ప్రారంభోత్సవం.

## చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి..

చిగురుమామిడి, ప్రభాత వార్త

ఇక నుండి 24 గంటల పాటు రైతులకు, వినియోగదారులకు అందుబాటులో పెట్రోల్, డీజిల్ ఉంచడమే లక్ష్యంగా గునుకులపల్లెలో బిపిసిఎల్ పెట్రోల్,డీజిల్ పంపును బుధవారం రోజున పున:ప్రారంభోత్స వం చేసినట్లు చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లెలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్,డీజిల్ పంపును కరీంనగర్ సిఎస్ సేల్స్ మేనేజర్ శరణ్ జిత్, పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ వెంకటరమణారెడ్డి పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్స రముల నుండి పెట్రోల్ పంపు మూసి వేయబడిందని, మూసివేసిన పెట్రోల్ పంపును తిరిగి ప్రారంభించడం రైతులకు శుభపరిణామమని వారు పేర్కొన్నారు. బిపిసిఎల్ పెట్రోల్,పంపును కన్స్యూమర్ నుండి రిటైల్ అవుట్ లెట్ కమర్షియల్ గా మార్చడం జరిగిందని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని, సహకార సంఘం అభివృద్ధికి పరస్పర సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ పెట్రోల్ పంపును ప్రైవేటు పంపులకు దీటుగా వినియోదారులకు, రైతులకు 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసినట్టు వారు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు, ఈ ప్రాంత వినియోగదారులు సద్వినియోగం చేసుకొని సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని రమణారెడ్డి కోరారు. పెట్రోల్ పంపు పున:ప్రారంభోత్స వానికి సహకరించిన నాస్కాబ్ చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావుకు సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి, పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య, కూతురు రవీందర్ రెడ్డి, పోతరవేని శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, అందే స్వామి, పేరాల లక్ష్మి, మాచమల్ల లచ్చవ్వ, సింగిల్ విండో సీఈవో కాటం నర్స య్య, సంఘ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# పారమితలో ఆకట్టుకున్న ప్రాజెక్ట్ ల ప్రదర్శన

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

కొత్తపల్లి మండలం పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 202324 విద్యాసంవత్స రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస ప్రదర్శన ఇంటర్ పి. బి. ఎల్ ముగింపు వేడుకలలో అదనపు జిల్లా పాలనాధికారి(లోకల్ బాడీస్) ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథి గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. పారమిత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత లను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రతిసంవత్స రం ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసనను నిర్వహిస్తుంది. అందులో భాగంగా 202324 విద్యాసంవత్స రానికి అన్ని పారమిత పాఠశాలలలో గత ఫిబ్రవరి మాసంలో 1500 మంది విద్యార్థులతో 200 గ్రూపులుగా తమ తమ పరిశోదనలు ప్రదర్శించగా అందులో 80 గ్రూపులు మంచి ప్రదర్శనను చూపించాయి. తరువాత మార్చి మాసంలో నిర్వహించిన చివరి పోటీలో 80 గ్రూపులు పాల్గొనగా 60 మంది విద్యార్థులతో కూడిన 12 గ్రూపులు 202324 సంవత్స రానికి పి. బి. ల్ అవార్డు విజేతలుగా గుర్తించారు, అవార్డులు పొందిన బెస్ట్ ప్రాజెక్ట్ లు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు జిల్లా పాలనాధికారి, పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు విజేతలకు అవార్డులు, సర్టిఫికెట్ లు ఇచ్చి విధ్యార్థులను సత్కరించారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన పిల్లలను సక్రమ మార్గంలో తీర్చిదిద్దే అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటి అని వారు చెప్పారు..గత రెండు దశాబ్దాలుగా ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన విద్యార్థులలో సమగ్ర అభి వృద్ధిని చూపుతుంది అనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, టి.యస్.వి.రమణ, వినోదరావు, వి.యు.ఎం .ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రశాంత్, కవితాప్రసాద్, పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పి.బి.ఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# కేజీబీవీ ఉద్యోగులకు మధ్యాహ్నం విరామ సమయంలో నిరసన

శంకరపట్నం ప్రభాతవార్త

పనికి సమాన వేతనం కల్పించాలికేజీబీవీ విద్యాలయాల్లో చిల్డ్రన్ కేర్ టేకర్ లను నియమించాలి. టీఎస్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్. కేజీ బీవీ ఉద్యోగులకు వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని టీఎస్ కస్తూరిబా బాలికల పాఠశాలలో బుధవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగు దశలవారీగా చేపట్టు నిరసన కార్యక్రమాల్లో భాగంగా (కేజీబీవీ )విద్యాలయంలో భోజన విరామ సమయంలో సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, యూటీఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్ ) నాయకులు ఎం ఏ ఖాద్రి మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి వేత్నన మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు చాలిచాలని జీతాలతో జీవితాలు గడుపుతూ రోజు రోజుకు పాఠశాలలో పని భారం అవుతుందని, నిత్య అవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని జీతాలు పెరుగటం లేదని ఏళ్ల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని, విద్యాలయాల్లో చిల్డ్రన్ కేర్ టేకర్ లను వెంటనే ప్రభుత్వం స్పందించి నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ శ్రీనివాస్ ఎంఎ అలీ ఎల్ శ్రీనివాస్ కేజీవీబీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# మండల అభివృద్ధి పనుల కొరకు 3.07 కోట్లు

శంకరపట్నం ప్రభాతవార్త

వ్రివిధ పనుల అభివృద్ధి కొరకు శంకరపట్నం మండలానికి ఎం,జి,ఎన్,ఆర్,ఎస్ నిధులను క్రింద రూ,,3.07 కోట్ల రూపాయలు బుధవారం విడుదల చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య తెలిపారు ఈ సందర్భంగా మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రమణయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మేయర్..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాపాక రమణయ్య బిఆర్ఎస్ పార్టీ నేత ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. బుధవారం కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు రవీందర్ సింగ్ రమణయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.

## కరీంనగర్ వార్త

# పల్లె ప్రకృతి వనంలో విద్యార్థుల వన భోజనం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం లో వన భోజనాల కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల వంటకాలు,



ఆహార పదార్థాలు ఇంటి వద్ద స్వయంగా వంటలు వండి తీసుకొని వచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్, మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోహెడ చంద్రమౌళి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసుకొచ్చిన వంటకాల రుచులను చూశారు. వివిధ రకాల వంటలు తయారీ విధానం పై, వంటలతో ఆరోగ్యానికి జరిగే ప్రయో జనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి వెల్ది గ్రామ సరిహద్దులో గల పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. పల్లె ప్రకృతి వనంలో వివిధ రకాల పండ్ల మొక్కలు, రంగురంగుల పువ్వులతో ఆకుపచ్చని చెట్లతో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం తో సరికొత్త అనుభూతిని విద్యార్థులు పొందిన్నారు. పల్లె ప్రకృతి వనంలో విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. పల్లె ప్రకృతి వనం లో విద్యార్థులు ఆట పాటలతో కేరింతలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, అంజయ్య, వనజ, సురేఖ, శ్రీనివాస్, వనిత, వీణ, మజహార్, వెంకటేశ్వర్లు, రజిత, హరిప్రియ, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలన విముక్తికై అవగాహన సదస్సు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేష్ గారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల సుభాష్ నగర్ లో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల, సైబర్ నేరాలు, వివిధ చట్టాలపై




అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలను నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఒకవేళ బాల్యవివాహాల గురించి సమాచారం అందించవలసిందిగా కోరారు. బాల్యవివాహాలను అరికట్టడానికి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగరంలోని వృద్ధుల, వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హోమ్ ను సందర్శించారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో మరియు స్వాధార్ హోమ్ లో పండ్ల పంపిణీ చేశారు. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, వృద్ధాశ్రమము, స్వాధార్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

# జెసి ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ మధ్యాహ్న భోజన నిర్వహణ

రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మిక తనిఖీలో బసంతపురం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నీళ్ల చారు కారం కూరలతో ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. రాజపేట మండలాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయాన్ని, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బసంతాపురం పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డుల పరిస్థితిని పరిశీలించారు. కార్యాలయంలోని అన్ని గదులను ఆయన సందర్శించి అనంతరం గంటపాటు కార్యాలయాల అధికారులు ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. తగు సూచనలు ఇచ్చారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి సలహాలు ఇచ్చారు. వివరాలను తహసీల్దార్ దామోదర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రేణికుంట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆ సమయంలో వ్యవసాయ అధికారిని పద్మజ అందుబాటులో లేకపోవడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు 1,30,000 ధాన్యం బస్తాలు రైతుల నుండి కొనుగోలు చేసినట్లు జెసికి చెప్పారు. ఆ తర్వాత



బసంతాపురం ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నీళ్ల చారు, కూరలో ఎక్కువ కారం ఉండడాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకొని వంటలు మంచిగా ఉండాలని జెసి సూచించారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఇతర వివరాలను ప్రధానోపాధ్యాయురాలు శైలజ ద్వారా అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. విద్యాబోధన విషయంలో అలక్ష్యం చేయరాదని అన్నారు. సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు. జెసి వెంట తహసిల్దార్ దామోదర్, నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి, ఆర్ఐలు రమేష్, నర్సింలు తదితరులు ఉన్నారు.

# సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్ గా మార్పు

రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మారుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకులు బల్ల యాదేశ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ లు వివరాలు చెప్పారు. ఈ సంవత్సరం లేదా వచ్చే సంవత్సరం నుండి పాఠశాల తరపున ఇచ్చే ప్రతి ధ్రువీకరణ పత్రం తోపాటు తీసి మెమోలు కూడా ఎస్ ఎస్ ఎన్ ఎమ్ జెడ్పిహెచ్ఎస్ రఘునాథపురం పేరుతో విడుదల చేయనున్నట్లు తెలిపారు. గతంలో రఘునాథపురం గ్రామంలో ఎస్ఎస్సి వరకు విద్యా బోధన



ఉండాలనే ఉద్దేశంతో సంగిశెట్టి నరసయ్య తనకున్న రెండు ఎకరాలకు పైగా విలువైన స్థలాన్ని ఉన్నత పాఠశాలకు అందజేస్తూ పాఠశాలను కూడా నిర్మించి తన ఔన్నత్యాన్ని, దాతృత్వాన్ని, విద్యపై ఉన్న అమితమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య గౌడ్ బల్లయాదేశ్ లతోపాటు గ్రామ పెద్దలు నాయకులు యువకులు, మహిళలు ప్రజలు మరోసారి సంగిశెట్టి నరసయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం అభినందనీయం

తుర్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త ,

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం అభినందనీయమని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో దాతలు గుగులోతు మహేందర్, శ్రీకాంత్ ,గుండెబోయిన బాల మల్లేష్ లు స్పోర్ట్స్ యూనిఫామ్ విద్యార్థులకు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నప్పుడే విద్యలో రాణించగలుగుతారని అన్నారు. పాఠశాల విద్యార్థులందరూ మంచి ఉన్నత స్థానంలో ఉండే విధంగా చదువుకోవాలని అన్నారు. పాఠశాలకు తన వంతు సహకారంగా కంప్యూటర్ ప్రింటర్ను బహుకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ములకలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూష రాణి పాఠశాలకు కంప్యూటర్ను బహుకరించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు ఇస్తున్న సహకారాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు



చక్కగా వినియోగించుకొని అభివృద్ధిలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, గ్రామ యువజన నాయకుడు గుండెబోయిన బాలమల్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కే శ్రీశైలం, ఎస్ భాను లత, అంగన్వాడీ టీచర్ తునికి సులోచన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కొమ్ము వెంకన్న

మద్దిరాల /నవంబర్ 27:ప్రభాతవార్త :



తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము వెంకన్న ఎన్నిక య్యారు. గతంలో 1990లో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా, 1995లో రైతు మిత్ర సంఘం అధ్యక్షులుగా, 2006 నుండి గ్రామ సర్పంచ్ గా, 2022 నుండి నేటి వరకు మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా, 2024 లో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల ఆవిలమల్లు కు,గ్రామ శాఖ అధ్యక్షులు తీకుళ్ల సుధాకర్ రెడ్డి, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మామిడి వెంకన్నకు ధన్యవాదాలు తెలిపారు.

# గంధం ఊరేగింపును విజయవంతం చేయాలి

ఆలేరు, నవంబర్ 27 ప్రభాతవార



ఈనెల 29న ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న గంధం ఊరేగింపు ఉత్సవాన్ని విజయవంతం చేయాలని దర్గా సంరక్షకులు హజరత్ మదర్ హుస్సేన్ హలీ బీద ని మధు కుమార్ కోరారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ఆలేరు పట్టణంలోని నాలుగో వార్డ్ కాటమయ్య నగర్ లోని బీద ని మధు కుమార్ ఇంటి దగ్గర నుండి రామసముద్రం బైపాస్ రోడ్డులో గల జిందాషా మదర్ బాబా దర్గా వరకు గంధం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మొదటి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వైస్ చైర్మన్ మొరిగాడి

# బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలి

తుర్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త

ఆలేరు నియోజకవర్గంలో అహర్నిశలు అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సామాజిక పరంగా కుర్మా యాదవ్ లు రాష్ట్ర ప్రభుత్వ మంత్రి పదవిలో లేరని, ముఖ్యమంత్రి యాదవుల కోటాలో బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు.

# నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులకు కనీస బేసిక్ పే చెల్లించాలి

తుర్కపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త



కేజీబీవీ పాఠశాలలో పనిచేసే టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగులకు కనీస బేసిక్ పే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల కేజీబీవీ పాఠశాల మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు అన్నిటిని వారికి కూడా కలగజేయాలని అన్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులు లాగా అన్ని సౌకర్యాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిలువేరు మహేష్ ,టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు పెద్ది బిక్షమయ్య, కేజీబీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల లక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అనిత ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ఈ నెల 30వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీజేపీ నేత దాసరి మల్లేశం అన్నారు. బుధవారం బీజేపీ ఆలేరు అసంబ్లీ విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శీను అధ్యక్షతన యాదగిరిగుట్టలో మయూరి గ్రాండ్ లో ఈ సందర్భంగా దాసరి మల్లేశం మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకిరాకముందుకు 6 గ్యారెంటీలు420 హామీలు ఇచ్చి ఏది అమలు చేయకుండా విజయోత్సవాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజలకు తీసుకెళ్లడానికి ఈనెల 30 నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ అశోక్ గౌడ్,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్రజనరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జాంగిర్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, అచ్చయ్య, రచ్చ శ్రీను, చిరిగే శ్రీను, దాచేపల్లి శ్రీను, బొట్టు కృష్ణ, మాధురి, రాజేందర్ రెడ్డి, కర్రె ప్రవీణ్ , గుంటుపల్లి సత్యం, గజరాజు, కాశీనాథ్, పూజారి కుమారస్వామి, తొండ కృష్ణ, చిలుమూల రవీందర్ రెడ్డి, శత్రు నాయక్,నంద గంగేష్,దయ్యాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ బుధవారం చేపట్టారు. డిసెంబర్ 1వ, తేదీన సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన విజయవంతం చేయాలని పంబ కరుణాకర్ కోరారు.



# చిన్నతనంలో ఆడ పిల్లలకు పెళ్లి చేస్తే మానసికంగా, ఆరోగ్యపరంగా కష్టాలు

**- సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు**

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.



చిన్నతనంలో ఆడ పిల్లలకు పెళ్లి చేస్తే మానసికంగా, ఆరోగ్యపరంగా చాలా కష్టాలు ఎదుర్కొవాల్సి వస్తుందని, వారికి భవిష్యత్‌లో ఎదిగే అవకాశాలు ఉండవని సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో సీనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాసులు అధ్యక్షతన బాల వివాహ ముక్త్ భారత్ సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాల, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతనే పెళ్లి చేసుకుంటే చట్టపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని, బాల్య వివాహాలు చేసిన వారికి, చేసుకున్న వారికి 2 సంవత్సరాల జైలు శిక్ష విధించవచ్చని, లక్ష రూపాయల వరకు జరిమానా పడుతుందని తెలిపారు. కొన్ని మారుమూల గ్రామాల్లో బాల్య వివాహాలను జరిపే ప్రయత్నాలు ఇప్పటికీ చేస్తున్నారని, వారికి చట్టపరంగా శిక్ష పడుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించి, వారికి ఇష్టం ఐనప్పుడే వివాహం చేయాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేసేందుకు ఒత్తిడి తీసుకు వస్తే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కానీ, తహశీల్దార్ కార్యాలయంలో గానీ, పోలీసు వారికి గానీ, 15100కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం కావాలనుకునే వారు కూడా ఈ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల, హెడ్ మాస్టర్ అరుణ, జిపి డివిఎస్ మూర్తి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ మెంబర్స్ నుచ్చు శ్రీనివాస్, కోరండ్ల సంకీర్తన తదితరులున్నారు.

# రోజు రోజుకు మరింత బలపడుతున్న బిజెపి

**- బిజెపి కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో, రామగుండంలో రోజు రోజుకు బిజెపి మరింత బలపడుతున్నదని బిజెపి కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి క్రియాశీల కార్యకర్తల సమావేశం జరిగింది. 110 క్రియాశీల సభ్యత్వ నమోదు చేసిన కార్యకర్తలు, 100 ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారికి ఫారాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటి నుంచి ప్రతి కార్యకర్తల ఇంటింటికి తిరగుతూ ప్రధాని చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశిపేట శివాజీ, స్టేట్ మహిళా మోర్చ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సొమారపు లావణ్య,



నాయకులు పెద్దపల్లి రవీందర్, దాసరి శ్రీనివాస్, మూకిరి రాజు, సుల్వ లక్ష్మీనర్సయ్య, మహావాది రామన్న,జనగామ శివరామకృష్ణ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:




పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు కరీంనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడ వరకు రాష్ట్ర కన్వీనర్ , జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని ఎన్నడు వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తేలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి స్థలం , పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో నూనె రాజేశం , గోవుల రాజిరెడ్డి , విజయ్ కుమార్ , బింగి రాజు కట్ల ప్రతాప్ , కల్వల తిరుపతి , శేనం చేరాలు , మేరా శంకరయ్య, పత్తి తిరుపతి రెడ్డి, కందుల సదా శివు , పలకల నరసింహారెడ్డి, మద్దల సంజీవ్ , బండారి సుధాకర్ , సతీష్ రవి , మారం మల్లేశం, మూల మల్లేశం , ఖాదర్ పాషా , చంద్రకల , లలిత ఠాగూర్ , అక్కపాక తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనాన్ని తొలగించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ పరిధి కాజిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అక్రమంగా నిర్మించిన హోటల్ శ్రీమయి లగ్జరీ వెనుకాల నూతన భవనాన్ని తొలగించాలని రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్ అరుశ్రీకి ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కాపురి సూర్య బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. సెల్లార్ అనుమతి లేకుండానే నిర్మించిన నగర పాలక సంస్థ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని టౌన్‌ప్లానింగ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో సాదుల శివ, ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్ తదితరులున్నారు.

## ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎంను కలిసిన పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఢిల్లీలో బుధవారం కలిశారు. తెలంగాణ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో మరింత మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించాలని అభ్యర్థించారు. తిరుమలకు తెలంగాణ నుంచి వచ్చే భక్తులు సంఖ్య ఎక్కువగా ఉంటుందని, వారి దర్శనం కోసం ప్రత్యేక కేటాయింపులు, సదుపాయాలు అవసరమని సూచించారు. భక్తులకు వెయ్యి నెంబర్ల కోటాను పెంచడం, ప్రత్యేక దర్శనం టోకెన్లు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో సహకరింఇ, భక్తుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవణ్ కల్యాణ్ హామీ ఇచ్చారని తెలిపారు.

## నృసింహాలయాన్ని దర్శించుకున్న కమెడియన్ బిత్తిరి సత్తి

ధర్మపురి ప్రభాతవార్త.

ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయాన్ని ప్రముఖ కమెడియన్, టీవీ యాంకర్ బిత్తిరి సత్తి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం ఈవో శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖనిలోని శ్రీ రామా విద్యానికేతన్‌లో శ్రీకాంత్ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ ఇ.శ్రీకాంత్, డాక్టర్ ఇ.సుమలత విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు.

## వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సామాజిక బాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా సింగరేణి ఆర్జీ 1 సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులు, మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు వృత్తి శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర 15 వృత్తి శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. గత సంవత్సర పరీక్షలు నిర్వహించగా, ఉత్తీర్ణత పొందిన 18 వృత్తి శిక్షణల అభ్యర్థులకు 365 సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. వృత్తి శిక్షణలను సద్వినియోగం చేసుకొని, సొంత యూనిట్లను స్థాపించుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సిఎంఓఐఎ ప్రతినిధి శ్రావణ్ కుమార్, ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంత రావు, సేవా సెక్రటరీ శిరీష, జాయింట్ సెక్రటరీ బీనాసింగ్, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, సభ్యులు రష్మీ సింగ్, కల్యాణి, సేవా కో ఆర్డినేటర్ మేడి తిరుపతి తదితరులున్నారు.



## క్రిసెంట్ పాఠశాలకు బంగారు పతకాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:







ఈనెల 24 ఆదివారం పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. మండలంలోని క్రిస్సెంట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ దుందుభిని మ్రోగించారు. జూనియర్ జావి లిన్ విభాగంలో జి.వర్షిత్ 12.37మీటర్లు, కె.విష్ణు ప్రియ 7.30మీటర్లు వేసి ప్రథమ స్థానం లో నిలిచి బంగారు పతకాన్ని సాధించారు. రన్నింగ్ విభాగంలో జి.వర్శిత్ ద్వితీయ స్థానంలో నిలిచి రెండవ బహుమతిని సాధించారు. అలాగే జిల్లా రూరల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, ఖో ఖో చేస్ విభాగాలలో 11మంది విద్యార్థులుఅద్భుతమైన ప్రదర్శన ఇచ్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రి సెంట్ ఉన్నత పాఠశాలలో నిర్వహించి న అభినందన కార్యక్రమానికి సయ్యద్ వజహతుల్ల అయాజ్, సి ఇ ఒ తహాబిలాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరుమాట్లడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలు కూడా అడ లనిదీనివల్ల మానసిక ఆనందం తో పాటు ఆరోగ్యంగా వుంటారని, ఇంక మీకు ఎన్నో అవకాశాలు రావాలని వారిని అభినందించారు. ఈ విజయానికి కారణమైన పి.ఇ.టి ఎం.డి నాజింకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ పల్ నసీర్, వైస్ ప్రిన్సిపాల్ జాఫర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులుపాల్గొని అభినందించారు.

## జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు వీణా దరి విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో వీణాదరి పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని, జి సాహితి మరియు 9వ తరగతి విద్యార్థి ఎం. మనితేజలు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారని కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. వ్యాసరచన పోటీలో 9వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పుష్పగుచ్ఛముతో అభినందించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు దుస్తుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మున్సిపల్ పరిధిలోని రామ్ నగర్ అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడికి వచ్చే పిల్లలకు ఏకరూపదుస్తులను పంపిణీ చేశారు ఈ మేరకు ప్రీస్కూల్ పిల్లలకు కౌన్సిలర్ నలుమాచు జ్యోతి రామకృష్ణ ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని సూచించారు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తారని మూడు సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా అంగన్వాడికి పంపించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడి ఉపాధ్యాయుని దండం మల్లేశ్వరి ఆయా అమల పలువురు విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

..కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** లైన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ శిబిరాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు లైన్స్ క్లబ్ ఎన్నో సామాజిక సేవలను నిరుపేదలకు అందిస్తుందని వారు అందిస్తున్న సేవలకు వెలకట్టలేమని వారి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 25 మందికి డయాబెటిస్ నిర్ధారణ అయింది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మహేశుని మల్లేశం ప్రధాన కార్యదర్శి రాజేష్ పవర్ నాయకులు రాములు పలువురు నాయకులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

## పోషక ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటాం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం, పరిశుభ్రత, కాలుష్యం వల్ల మనకు జరిగే నష్టాల గురించి మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలు సరిగా పోషకాహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే ఇబ్బందులతో పాటు ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో దానితో పాటు పిల్లలు పరిశుభ్రత పాటించాలని విద్యార్థులు అర్థమయ్యే విధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు నందన, మానస, మాధురి, లావణ్య, నిహారిక, నిత్య, నిఖిత, మనీషా, మతంకి, మనస్విని, ముస్కాన్, కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రశాంతి, ఉపాధ్యాయుడు అశోక్ తో పాటు అంగన్వాడీ టీచర్లుపాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

-- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి




**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ఈనెల 29,30 తేదిలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరపతలపెట్టిన సిపిఎం పార్టీ జిల్లా 10వ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో ఆయన మాట్లాడుతూ.... కష్టజీవుల పక్షాన నికరంగా నిలబడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా పదవ మహాసభలు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ సీతారం ఏచూరి నగర్ లో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో మూడు సంవత్సరాల ఉద్యమాలను సమీక్షించుకోని, భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుంటామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందన్నారు. నాటి నుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన కష్టజీవుల దోపిడికి వ్యతిరేకంగా పోరాడుతున్నది ఎర్రజెండానే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అతి ముఖ్యమైన గ్యారంటీ సొంత ఇంటి స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ నేటికి అమలు కావడం లేదన్నారు. రేషన్ కార్డు లేక అనేక మంది కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని, వెంటనే రేషన్ కార్డుల మంజూరు చేయడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి శీలం అశోక్, కమిటి సభ్యులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రణవ్ పరామర్శ



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం దేశాయి పల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండల్ రెడ్డి తండ్రి పుల్లారెడ్డి మంగళ వారం, శ్రీరాముల పేట మాజీ సర్పంచ్ కాంతాల శంకర్ రెడ్డి, లస్మక్కపల్లి లో మ్యాకల మల్లారెడ్డి, నాగిడి భారతమ్మ, నర్సింగాపూర్ లో వంగల సమ్మిరెడ్డి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు తమ నాయకుల తో పై కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఆయన వెంట సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, నల్లగోని సతీష్, నాయకులు రఘుపాల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, వంజాల సతీష్, కొమురయ్య, చొక్కారావు, తిరుపతి రెడ్డి, తిరుపతయ్య, పోతరవేన సతీష్, కోమల్ రెడ్డితో పాటు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## అయ్యప్ప దేవాలయం లో మాలాధారణలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప భక్తులకు మాలాధారణలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ , చొప్పదండి కి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప స్వామి దీక్షలను ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ చరణాచార్యులు గారిచే మాలధారణ తీసుకోవడం జరిగిందన్నారు. మాలాధారణ వేసుకునే భక్తులందరికి ఈ సంవత్సరం నుండి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎలిగేటి రాములు, బత్తిని ప్రశాంత్ భక్తులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వహణ పై విచారణ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్ స్కూల్ లో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు పై వచ్చిన ఫిర్యాదు పై బుధవారం జమ్మికుంట ఎంపిడివో భీమేష్, ఏపిఎం తో కలిసి పాఠశాలలో విచారణ చేపట్టారు. విచారణలో వచ్చిన అంశాల పై నిర్వాహకురాలు ఆరోగ్యం సరిగా లేనందున ఒక్కరోజు వాళ్ళ కుటుంబ సభ్యులచే వంట చేయించడం జరిగిందని, ఇటువంటి తప్పిదం జరగకుండా చూస్తామని మధ్యాహ్న భోజనం నిర్వాహకురాలు తెలిపినట్లు తెలిపారు. వారం రోజులు గ్రామ సంఘం చే ప్రతిరోజు పిల్లలకు వండించే ఆహారాన్ని చెక్ చేయమని చెప్పడం జరిగింది. ఏ విధమైన లోపాలు ఉన్న వెంటనే గ్రామ సంఘం చే మరోక గ్రూప్ నీ ప్రతిపాదించి మధ్యాహ్న భోజన పనిని అప్పగించవలసిందిగా గ్రామ సంఘంకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ సెక్రటరీ, గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివోఏ తదితరులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడా పోటిలలో రాష్ట్ర స్థాయికి ఎంపికపై అభినందన

*చిట్యాల, నవంబర్ 27, ప్రభాతవార్త*

క్రీడాలలో కూడా విద్యార్థులు రాణించాలని ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ అన్నారు. పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి అండర్ 14హాకీ పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా వారిని బుధవారం సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాపురం రాము, చంద్రశేఖర్, అజిముద్దీన్, భాను, సత్యనారాయణ, ప్రకాష్, పరమేష్, బిక్షం తదితరులు ఉన్నారు.

# 32 రోజుల రాజన్న హుండీ ఆదాయం రూ.1.50 కోట్లు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి గడిచిన 32 రోజుల్లో కోటి 50లక్షల 24వేల 507 రూపాయల హుండీ ఆదాయం వచ్చిందని ఈఓ వినోద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించారు. ఎస్‌పిఎఫ్, హోంగార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్ల నడుమ ఈ హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీ కౌంటింగ్ ప్రక్రియలో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు పాల్గొని లెక్కింపు చేపట్టారు. కాగా గడిచిన 32 రోజుల్లో కోటి 50లక్షల 24వేల 507 రూపాయల హుండీ ఆదాయం నగదు రూపంలో వచ్చిందని, 170 గ్రాముల బంగారం, 9కిలోల 800 గ్రాముల వెండి సమకూరిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఏసి కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, బిల్లులు విడుదల చేయాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు కొనరావుపేట ఎంఈఓకు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెనూ ఛార్జీలు, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి మధ్యాహ్న భోజన కార్మికులు వంట చేసి పెడుతున్నారని, దీంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకొని పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఈ నెల 29న కొనరావుపేట మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమానికి పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మధ్యాహ్న



భోజన రంగం కార్యదర్శి గురుజల శ్రీధర్, మధ్యాహ్న భోజన రంగం కార్మికులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన
# టీజీవో నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సమరసేన్, కార్యవర్గ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అందజేశారు. జిల్లా కార్యదర్శి సయ్యద్ జబీ ఉల్లా, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రాజు, కోశాధికారి అబ్దుల్ రసూల్ అహ్మద్, ఉపాధ్యాక్షులు అంజిరెడ్డి, అబ్దుల్ వాజిద్, శరత్ కుమార్, మల్హోత్రా, జానకి, జాయింట్ సెక్రటరీలు సాయికిరన్, శ్రీకాంత్, చంద్రకళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, పబ్లిసిటి సెక్రటరీ కిరన్, ఆఫీస్ సెక్రటరీ వరున్, కల్చరర్ సెక్రటరీ వినోద్, స్పోర్ట్స్ సెక్రటరీ లక్షణ్, మరియు ఎక్జిక్యూటివ్ మెంబర్లుగా శేఖర్, కవిత, భాగ్యలక్ష్మి, శ్రావ్యపటేల్‌లు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# సంఘం ప్రతిష్టకు భంగం కలిగించినందుకే సభ్యత్వం తొలగింపు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా ర్త

మండలంలోని పందిళ్ళ గ్రామంలో ముదిరాజ్ కులస్తులు బుధవారం విలేకరుల సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ కొందరు ముదిరాజ్ సంఘం సభ్యులు కొంతమంది సంఘంలో అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలు చేస్తూ సంఘ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. పెద్దమ్మ ఆలయం నిర్మాణం ముదిరాజ్ కమిటీ సభ్యులు ఒక్కొక్కరికి చొప్పున 5,000 చొప్పున విరాళాల స్వీకరిస్తున్నామని ఆరోపించిన వ్యక్తులను కూడా విరాళాలు ఇవ్వమని అడుగుతే ఆలయ నిర్మాణానికి సహకరించ పోగా సంఘంపై అవినీతి ఆరోపణలు చేసిన కందుల రాజేశం కందుల స్వామి పోతరవేన స్వామి పోతరవేన మల్లేశంలను సంఘ పరువుకు ప్రతిష్టలకు భంగం కలిగించినందున వారి సభ్యత్వాన్ని సంఘం నుండి తొలగిస్తున్నట్లు ముదిరాజ్ సంఘ కమిటీ తెలిపారు

# సమావేశ వేదిక నిర్మాణంకు భూమి పూజ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కనగర్తి జడ్పిహెచ్ఎస్ ఆవరణలో సమావేశ వేదిక నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.వినోద్ కుమార్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, తాజా మాజీ ఉప సర్పంచ్ దేవరాజ్, గ్రామ పెద్దలు భూంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గోదావరికి హారతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





జీవకోటి మనుగడకు దోహద పడే నదులను భారత దేశంలో దేవుళ్లా కొలుస్తారు. ఇందులో భాగంగా తెలంగాణ ముఖ్యమైన నది గోదావరిని ప్రతీ ఒక్కరూ దైవంగా భావించి గంగమ్మ తల్లికి హారతిని ఇస్తారు. సకల ప్రాణులను చల్లంగా చూడాలని వేడుకుంటూ ప్రతీ ఏటా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి, హారతిని ఇస్తారు. ఈ మేరకు స్థానిక గోదావరి వద్ద కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన మహిళాభక్తులు గోదావరికి హారతి ఇచ్చి గంగమ్మకు పూజలు చేశారు. గోదావరికి హారతితో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గంగమ్మ తల్లి ప్రజలందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారు.




# ధాన్యం కోనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

-డిసిఓ రామకృష్ణ

చందుర్తి, నవంబర్ 27: ప్రభాతవార్త :



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా సహకార అధికారి రామ కృష్ణ అన్నారు, బుధవారం చందుర్తి మండలంలోని మూడ పల్లి, రామన్నపేట గ్రామాల్లో సింగల్ విండో అధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రికార్డుల పరిశీలన, స్టాక్ వివరాలు ఆరా తీశారు.ఇప్పటి వరకు తరలించిన ధాన్యం వివరాలు రైతుల నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు, డి సి ఓ వెంట సిబ్బంది ఉన్నారు.

# సిఎం బంధువుల వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



సిఎం రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల జగదీశ్వర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలు హైదరాబాద్ శంషాబాద్‌లో గల జిఎంఆర్ అరేనాలో బుధవారం జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆశీర్వదించారు.

# ఈ నెల 29న కుటుంబ నియంత్రణ శిబిరం

**- వేములవాడ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య**

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 29న శుక్రవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో మగ వారికి కోత కుట్టు లేని వ్యాసెక్టమీ ఆపరేషన్లు చేయడం జరుగుతుందని, ఉదయం 9గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వసంత రావు హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# మంథని పట్టణానికి పట్టనున్న మహర్ధశ

**- అన్ని రంగాల్లో అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న ఐటీ మంత్రి**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం కేంద్రం అభివృద్ధిలో అందరికి ఆదర్శంగా ఉండేవిధంగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి శ్రీకారం చుట్టారు. గత పదిసంవత్సరాలు మంథని ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంథని మున్సిపాలిటి కూడ కాంగ్రెస్ పార్టీకి దక్కటంతో అభివృద్దిని మంత్రి శ్రీధర్‌బాబు పరుగులు పెట్టిస్తున్నారు. మంథని మున్సిపాలిటిలో గత నాలుగు సంవత్సరాలు జరుగని అభివృద్ది పనులు ప్రస్తుతం జోరందుకున్నాయి. పట్టణంలోని అన్ని వార్డుల్లో సెంట్రల్ డ్రైనేజీ సిస్టంతో పాటు సిసి రోడ్డు నిర్మాణాలు, పట్టణ ప్రజలకు తాగునీటి సౌకర్యం కోసం రూ. 12కోట్లతో వాటర్‌ట్యాంకు నిర్మాణంతో పాటు పైపులైను పనులు చేపట్టడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో వార్డుకు కోటి రూపాయల చొప్పున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వీటితో మంథని పట్టణం నుండి మంచిర్యాల జిల్లా చెన్నూరు వెళ్లటానికి మంథని శివారులోని గోదావరి నదిపైన రూ.126 కోట్లతో వంతెన నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు నిధులు మంజూరు చేశారు. త్వరలో ఈవంతెన నిర్మాణానికి టెండర్లు పూర్తి అయి శంకు స్థాపన జరుగు తుందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. గోదావరినదిపైన వంతెన నిర్మాణం జరిగితే మంథని పట్టణం వ్యాపార రంగంలో అన్నివిధాలుగా అభివృద్ది చెందుతుంది. అదేవిధంగా మంథని పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణం కూచ్‌రాజ్‌పల్లి వద్ద నిర్మాణం చేయటానికి సైతం మంత్రి శ్రీధర్‌బాబు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితో పాటు మంథని పట్టణంలో ఐటీ కంపెనీని ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి చెందిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అదేవిధంగా 150 కుటీర పరిశ్రమలతో మహిళలకు మంథనిలో ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయనున్నారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతకు బహుళజాతి కంపెనీల్లో ఐటీ ఉద్యోగాలు కల్పించటానికి ఇక్కడ వృత్తి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మంథని మున్సిపల్ కార్యాలయాన్ని అన్ని హంగులతో నూతన భవనాన్ని ఏర్పాటు చేయటానికి నిదులు మంజూరుచేశారు. గోదావరి నదీ తీరంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా రూ. 2కోట్లతో పలు అభివృద్ది పనులు నిర్మాణించటానికి నిదులు మంజూరు చేశారు. వీటితో పాటు మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంథని పట్టణం సుందరీకరణ చేయటంతో పాటు ఇంత కాలం డంపింగ్ యార్డుతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. వీటితో పాటు వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను వేరు చేస్తూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించటానికి మంత్రి సహకారంతో నిదులు మంజూరు కానున్నాయి. ఏదిఏమైన మంథని పట్టణం రాబోయే రోజుల్లో అభివృద్దికి కేరాఫ్‌గా నిలవటం ఖాయం.

# మంథని వార్త

## యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

**- ఎపిఎ జియం**

రామగిరి ప్రభాతవార్త:



యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన జిసిఎల్ 215 కు చెందిన ఎఫ్ బి ఎల్ (డీజిల్) యంత్రాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ కోరెం జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, అధికారులు బాలరాజు, వేణు కుమార్, రవిచంద్ర, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు ఇ.గంగాధర్, మందల కొమురయ్య, పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో జరిగే ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

**-కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి**

మంథనిరూరల్ ప్రభాతవార్త :



పెద్దపల్లి లో డిసెంబర్ 4న జరిగే ప్రజాపాలన విజయోత్స సభను జయప్రదం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి కోరారు. పెద్దపల్లి లో జరిగే జిల్లాలోని రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల్ని సమకూర్చడమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నదని, ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని, భారతదేశంలో మన రాష్ట్రంలోనే తొలిసారిగా రైతులకు ఎకరానికి సుమారు పదకొండు వేల దాకా రైతుకు లబ్ది చేకూరుతుందని, రైతుని రాజు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములు అడ్డగోలుగా లాక్కొని ఇప్పుడు మాయమాటలు చెబుతూ గిరిజనులను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని, కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని, రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వడ్డీకే నెలకు రూ. 6500 కోట్ల రూపాయలు కట్టాల్సి వస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ప్రజా ప్రభుత్వం ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని, అందుకు ప్రతి ఒక్క రైతు ఈ కార్యక్రమాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేందర్ రెడ్డి కోరారు.

## చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండల రూరల్ గ్రామం కల్లెడ గ్రామ పరిదిలోని శివారు ప్రాంత చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.వ్యక్తి వయస్సు సుమారుగా 30-35 ఏళ్ల ఉంటుందని మృతదేహంపై తెలుపు ముదురు నీలి రంగు గీతలు గల చొక్కా నేవీ బ్లూ రంగు నిక్కర్ ఉన్నాయి.మృతుని వివరాలు మృతికి గల కారణాలు గుర్తింపు తర్వాతే తెలియాల్సి ఉంది.మృతదేహం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచారు.వ్యక్తి గుర్తించి వారు వివరాలు తెలిసినవారు రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్సై సదకార్ 8712656822 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## విజయ సంకల్ప మహాపాదయాత్రకు తరలివెళ్లిన ఉద్యమకారులు

ముత్తారం, ప్రభాతవార్త.



కరీంనగర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నుంచి వేములవాడకు బుధవారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహాపాదయాత్రకు ముత్తారం మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు బండారి సుధాకర్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు తరలివెళ్లారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ విజయ సంకల్ప మహాపాదయాత్ర చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కరీంనగర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నుంచి ఉదయం 11గంటలకు ఈ మహాపాదయాత్ర ప్రారంభమయిందని, మండలం నుంచి అధిక సంఖ్యలో ఉద్యమకారులు పాల్గొని వేములవాడకు తరలివెళ్తున్నట్లు తెలిపారు. తరలివెళ్లిన వారిలో ఉద్యమకారులు అల్లం తిరుపతి, అక్కల స్వామి తదితరులున్నారు.

## డిజిఎంను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు

రామగిరి ప్రభాతవార్త:



అడ్రియల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఎస్ఓఎం నుండి డి జి ఎం గా ప్రమోషన్ పొందిన కోరెం జనార్దన్ ను బుధవారం ఏఐటీయూసీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ కందికట్ల సమ్మయ్య, జాయింట్ సెక్రెటరీ రవికుమార్,బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మర్దన కిరణ్ కుమార్,పిట్ సెక్రటరీ ఇప్ప గంగాధర్,అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కుమార్,మైన్స్ కమిటీ మెంబర్స్ రవీందర్ రాథోడ్,శరత్ రవికుమార్ పాల్గొన్నారు.

## ఆర్జిత్రీలో కార్తీక మాస వన మహోత్సవం

రామగిరి ప్రభాతవార్త :



ఆర్ జి త్రీ ఏరియా జీఎం కార్యాలయం లోని ఆవరణలో కార్తీకమాసం చివరి వారం సందర్భంగా వనమహోత్సవం మహిళ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు.మహిళ ఉద్యోగులంతా ఒక్కచోట చేరి వన మహోత్సవం ఏర్పాటు చేసుకొని ఉసిరి చెట్ల కింద వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు.ఇందులో భాగంగా ఉసిరి చెట్టుకు పూజ చేసి,ఎంతో ఔషధ ప్రాయమైన ఉసిరి చెట్టు కింద సామూహిక వనభోజనం నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరు కలిసి ఒకే చోట కార్తీకమాసం వనభోజనాల్లో సాంప్రదాయ దుస్తులతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ మెంబర్ మరియు బ్రాంచ్ సెక్రెటరీ టి మల్లిక ,సెంట్రల్ కమిటీ మెంబర్స్ బెల్లం జ్యోతి, మాచర్ల లావణ్య ,వరకాల వేదశ్రీ ,రమ్య రెడ్డి, సీతం రజిని మరియు జీఎం ఆఫీస్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతిలో ఆకట్టుకున్న సైన్స్ ఫేర్

రామగిరి ప్రభాతవార్త:

మండలంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఫేర్ నమూనాలు సైన్స్,టెక్నాలజీ పైన వివిధ రకాల ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఆహారం ఆరోగ్యం,పరిశుభ్రత,రవాణా మరియు సమాచారం,వ్యర్ధాల నిర్వహణ,వనరుల నిర్వహణ, గణిత నమూనాలు, కంప్యూటరైజేషన్ థింకింగ్ తదితర నమూనాలు ఆకట్టుకున్నాయి. పై అంశాలపై 80 రకాల ఎగ్జిబిట్స్ నమూనాలు ఆకర్షించాయి ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌ని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ప్రారంభించి ఎగ్జిబిట్స్ చేసిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని అనుసరించి తమ మేధో సంపత్తిని పెంపొందించుకోవాలని విద్యార్థి, విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రాము, సైన్స్ ఉపాధ్యాయుడు గి. సత్యనారాయణ ,రవీందర్, వీర రాజు, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ట్రైని ఐఎఎస్ అధికారుల బృందం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ట్రైని ఐఎఎస్ అధికారుల బృందం బుధవారం సందర్శించారు. కళాశాలలోని ఉన్న ప్రయోగశాలలు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల భవిష్యత్తుపై తగు సూచనలు, సలహాలను అందించారు. ఇంగ్లీష్,కంప్యూటర్‌తో పాటు ప్రతీ విద్యార్థి సాంకేతిక పరి జ్ఞానం కల్గి ఉండాలని సూచించారు. కళాశాలలో జరిగిన జాబు మేళాల గుర్చి అడిగి ఎన్నికైన విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. జార్ఖండ్, బిహార్‌లకు చెందిన ట్రైని ఐఎఎస్‌లు శివప్రసాద్, అక్షిత్, ప్రాచీ ఉత్స వపర్వవ్‌లు కళాశాలను సందర్శించగా, వారి వెంట కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు అంజనేయులు, శ్రవణ్‌కుమార్, వాణి, ఆదివిష్ణు, బిక్షమయ్య, కృష్ణప్రసాద్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**- ఎస్సై చిర సతీష్**

గొల్లపెల్లి ప్రభాతవార్త :



ప్రార్థన మందిరాలు పరిసర ప్రాంతాలలో ఎలాంటి దొంగతనాలు,అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ఆలయాలు, ప్రార్థన మందిరాల వద్ద జరిగిన సంఘటనలు దృష్ట్యా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రార్థన మందిరాల అధ్యక్షులతో గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రార్థన మందిరాలు, పరిసర ప్రాంతాలలో ఎలాంటి దొంగతనాలు అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రార్థన మందిరాల వద్ద ఎవరైనా ఇతరులకు ఇబ్బంది కలిగించే ప్రకటనలు చేసిన చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇట్టి సమావేశంలో ప్రార్థన మందిరాల అధ్యక్షులు పాల్గొన్నారు

## ఘనంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవం

గొల్లపల్లి ప్రభాతవార్త :

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్స వ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో ఘనంగా ఆలయ వార్షికోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అమ్మవారికి పాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో దీపోత్స వం నిర్వహించారు మహిళలు భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామం పారాయణం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోల్లం రమేష్, ఆర్యవైశ్య సంఘం మండల ,పట్టణ అధ్యక్షులు కాసం రాజశేఖర్, అనంతల భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చాద వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి ద్యోతుల రాజేశం,పట్టణ ప్రధాన కార్యదర్శి వెలిశాలా బుచ్చయ్య, కోశాధికారి పల్లెర్ల గంగాధర్, మార్కెట్ డైరెక్టర్ చాద సత్తయ్య,సభ్యులు ఎర్ర మల్లేశం తదితరులు పాల్గొన్నారు



## మెన్స్ ట్రూ వాల్ జిన్‌పై అవగాహన కార్యక్రమం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:




కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో వుమెన్ ఎంపవర్మెంట్ ,హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఆటమ్ హాస్పిటల్ నుండి డాక్టర్ శ్రీజ బద్దం హాజరై విద్యార్థినులకు రుతుక్రమంలో వచ్చే సమస్యలు, పాటించవలసిన వ్యక్తిగత శుభ్రత కు సంబంధించిన విషయాలను కూలంకషంగా వివరించారు. పిసిఒడి సమస్య గురించి కూడా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వివరించారు. ఈ రోజుల్లో రుతుక్రమ సమస్యలు వివిధ కారణాలవల్ల వస్తున్నాయని వాటి నుండి ఏ విధంగా బయటపడాలో కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి రజినీ దేవి ,కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి వరలక్ష్మి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు

## దీక్ష దివస్ కార్యక్రమం విజయవంతం చేయాలి

**- జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అధ్యక్షతన "29 నవంబర్ న జరుగబోయే దీక్ష దివస్" సన్నాహక సమావేశము నిర్వహించారు జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ నెల 29నవంబర్ నాడు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించుకోవడం.. దీక్ష దివస్ కోసం మాజీ ఎమ్మెల్సీ సలీం గారు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ గా పాల్గొంటారు..జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల, మునిసిపల్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పేర్కొన్నారు. కేసీఆర్ గారు చేపట్టిన తెలంగాణ పోరాటం అలుపెరుగనిపోరాటం అని దీక్ష దివస్ కార్యక్రమం సందర్భంగా భవిష్యత్ తరాలకు ఒక స్ఫూర్తి పోరాటంగా చెప్పాలని.. చరిత్రను మర్చిపోవద్దని.. చరిత్రను మర్చిపోతే మనలను కూడా మర్చిపోతారని...ఎన్నో ఉద్యమాలు, జాతీయ స్థాయి నాయకులను ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కేసీఆర్ గారికే సాధ్యమైందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, డిసి యం ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కుఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, జగిత్యాల బి ఆర్ యస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, అవారి శివకేసరి బాబు, దారిశెట్టి రాజేష్, అయ్యోరి రాజేష్ మరియు, నరేందర్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్లు, మాజీ ఎంపీపీ లు, మాజీ జడ్పీటీసీ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు బి ఆర్ యస్ సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు అమీన్ బాయ్,వొల్లెం మల్లేశం, చేని తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్‌స్టాప్

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగుట కొరకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో జగిత్యాల డిపో మేనేజర్ సునీత ఆదేశాల మేరకు ఎక్స్ రోడ్డు వద్ద ఎక్స్‌ప్రెస్ బస్‌స్టాప్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,నగునూరి నర్సాగౌడ్,జంక శ్రీను,తాడేపు లింగన్న,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శస్త్ర చికిత్స కోసం చెలిమెడకు తరలింపు

ఓదెల ప్రభాత వార్త:



ఉచిత కంటి శస్త్ర చికిత్స కోసం చల్మెడ ఆనందరావు హాస్పటల్ కు బుధవారం తరలించామని ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ తెలిపారు అదేవిధంగా వీరందరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చల్మెడ ఆనందరావు ఆసుపత్రికి పోవటానికి అన్ని సౌకర్యాలు కల్పించిన మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,డా.అనురాగ్ పవార్, డా.శుభం, గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ పల్కపాటి రాజేష్ కుమార్,లగిశెట్టి వంశీ,డా.సర్వర్ పాల్గొన్నారు.

## గాయత్రిలో భగవద్గీత కంఠస్థ పోటీలు

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



గీతా జయంతి ని పురస్కరించుకొని శ్రీమద్భగవద్గీత శ్లోక మండల స్థాయి కంఠస్థ పోటీలు గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో గాయత్రి విద్యానికేతన్ పెద్దపల్లి లో నిర్వహించారు. శ్రీమద్భగవద్గీత 5 వ అధ్యాయం పోటీలను వేపూరి రాములు గౌడ్, కొన సత్యనారాయణ, బుర్ర శంకరయ్య, వీరి ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించగా, న్యాయ నిర్ణేతలుగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.... పోటీలలో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్, వంశీకృష్ణ పాఠశాల మరియు కాకతీయ పాఠశాల కు చెందినటువంటి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులు పొందినవారు శిశు స్థాయిలో హరిణి, సహస్ర, అద్విత్.. ప్రాథమిక స్థాయిలో శ్రీనిక, నైనిక, సహాల ప్రథమ, మాధ్యమిక స్థాయిలో కార్తీక్, దివిజ, అక్షర ప్రథమ, ఉన్నత స్థాయిలో గీతిక సుభిక్షన్, హర్షిని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలను డిసెంబర్ 4 న గోదావరిఖనిలో నిర్వహించ నున్నట్లు ముందస్తుగా ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి రజిని శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, పి ఈ టి ప్రవం తి, సంతోష్, కాసిం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూపులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన రైతు భరోసా పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సింగిల్ విండో డైరెక్టర్లు ముస్కు తిరుపతి ముస్కు శ్రీనివాసులు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కి 11 నెలలు గడుస్తున్నప్పటికీ రైతు భరోసా పథకం రెండు లక్షల రుణమాఫీ ఉచేయలేదన్నారు రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప రైతు లకు చేసిందేమీ లేదన్నారు సన్నకారు రైతులు రైతు భరోసా కోసం ఎదురు చూసి ఇక రావు అనుకోని పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్లి అధిక వడ్డీలకు అప్పు తీసుకోవాల్సి వస్తుందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం రెండు లక్షల రుణమాఫీ లు త్వరితగతిన అమలు చేసి సన్నకారు రైతులను ఆదుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆవుల రాజు ఎరుకల కృష్ణ లు ఉన్నారు

# డిసెంబర్ 4న పెద్ద కాల్వలలో నిరుద్యోగ విజయోత్సవ సభ

**- పెద్దపల్లిలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- సిఎం పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణ స్థలం పరిశీలన**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్ద కాల్వలలో నిరుద్యోగ విజయోత్సవ సభ జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్ద కాల్వలలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాతీ స్థలాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో స్థలాన్ని శుభ్రం చేయాలని, రేపు ఉదయం స్టేజ్ ఏర్పాటు కోసం హైదరాబాద్ నుంచి బృందం వస్తుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వారి వెంట పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహశీల్దార్ రాజ్‌కుమార్, ఈఈఆర్అండ్‌బి భావ్‌సింగ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.





## బ్యాలెట్ ఓటింగ్ కావాలని వేసిన పిల్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు

**- జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

భారత దేశ చట్ట సభలకు జరిగే ఎన్నికలలో ఈవిఎంలను రద్దు చేసి బ్యాలెట్ ఓటింగ్ ప్రవేశ పెట్టాలని సుప్రీంకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిల్)ను కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పిబి వరాలే తీర్పు ఇచ్చారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ కావాలని సుప్రీం కోర్టులో మత ప్రచారకుడు డాక్టర్ కెఎ.పాల్ వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్‌ను విచారించిన న్యాయస్థానం, ఎన్నికలలో ఓటమి చెందిన వారు తప్పు పట్టడం మంచిది కాదని, ఎన్నికలలో గెలిచినప్పుడు ఉండని ఫిర్యాదు, ఓడిపోతే మాత్రం ఈవిఎంలను ప్రశ్నించడం మంచిది కాదని తెలిపిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.



## విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి.. సివిల్ జడ్జి అలేఖ్య..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

విద్యార్థి దశ నుండే చట్టాలపైన అవగాహన పెంచుకుని, న్యాయ పరిజ్ఞాన విషయాలను తెలుసుకోవాలని వాటిపై అవగాహన కల్గి ఉండాలని హుజురాబాద్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య అన్నారు. బుధవారం పట్టణ ంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన, న్యాయ విజ్ఞాన సదస్సుకు సవిల్ జడ్జిలు అలేఖ్య, పద్మసాయిశ్రీ, స్వాతిలు ముగ్గురు న్యాయమూర్తులు ముఖ్య అతిథులుగా హజరయ్యారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి అలేఖ్య మాట్లాడుతూ ప్రపంచంలో భారత న్యాయవ్యవస్థ అత్యంత శక్తివంతమైందని, మన దేశం లోని చట్టాలు అందరికి సమానంగా ఉంటాయని ఆమె అన్నారు. ఎప్పుడు ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కులతో పాటు.. తమ బాధ్యతలను ఎప్పట కప్పుడు నిర్వర్తించాలని చట్టాలకు లోబడి జీవించాలని ఆమె అన్నారు. బాలికలు విద్యార్థి దశ నుండే న్యాయం, చట్టం, ప్రజాస్వామ్యం అనే అంశా లపై అనక్తి పెంచుకుని, పరిజ్ఞానాన్ని సాదించుకోవాలని అలేఖ్య సూచించారు. బాల్య వివాహాలను విద్యావంతులైన మహిళలు ముందుకు వచ్చి, రూపుమాపాలని ఆమె పిలుపునిచ్చారు. చదువుతో పాటు శారీరక, మానసికమైన పరిస్థితులను ఎప్పటికప్పుడు వ్యాయామం ద్వారా పౌష్టికాహారం ద్వారా గొప్ప వ్యక్తులు రాసిన పుస_కాలను చదివి, విజ్ఞాన వంతులుగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. ఉన్నత చదువులతో పాటు అత్యున్నతమైన వ్యక్తిత్వం కల్గి ఉండాలని అలేఖ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాగమణి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.





## కాళికామాత దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

*పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త..*

.పెద్దపెల్లి లోని రంగంపల్లి రాజీవ్ రహదారి ప్రక్కనగల కాళికామాత దేవాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కాళికామాత అమ్మవారి ద ం శ న ం చేనుకున్నారు. ఆలయ అర్చకుడు సాయి ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించారు.



## కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన తరలించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**అప్పన్నపేటలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

*పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో



ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని వంద శాతం కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నార

## సిఎం రేవంత్‌రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సోదరుడు కొండల్‌రెడ్డి కుమార్తె వివాహంలో పాల్గొన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ఎఐసిసి సెక్రెటరీ పిసి విష్ణునాదు విశ్వనాథన్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి మాజీ ఎఐసిసి సెక్రెటరీ శ్రీనివాస్ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,ఎమ్మెల్సీ పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్,మంత్రి సీతక్క,ఎమ్మెల్యేలు ప్రేమ్‌సాగర్ రావు,మల్లారెడ్డి, వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఎంఈవో లు రోజుకో పాఠశాలను సందర్శించాలి

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త,:*

మండల విద్యాధికారులు ,వారి మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు.. అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. సరుకుల నిల్వ గది, రికార్డులు పరిశీలించి నాణ్యత పాటిస్తున్నారో,లేదో చూడాలన్నారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు. వీలైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పాఠశాలకు రప్పించి వారి సమక్షంలో భోజనం చేయాలన్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని, మెనూ పాటించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీహెచ్ సీ వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు.. పాఠాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓలకు సూచించారు. హాస్టల నిర్వహణపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. డీఈఓ జనార్ధన్ రావు,జిల్లాలోని మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

